జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ శనివారం 14 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 51 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## దేశరైతులను ఆదుకోవడానికి కృషి

- కాంగ్రెస్ మాత్రం అసత్య ప్రచారాలకే పరిమితం
- అసోంలో ప్రధాని మోదీ పర్యటన
- పీఎం కిసాన్ నిధులు రిలీజ్
- ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించిన మోదీ

# రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్



- సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణానికి రూ. 2,316 కోట్లు
- డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌పై 90 శాతం సబ్సిడీ
- ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం
- ఏపీ కేబినెట్‌లో పలు పనులకు ఆమోదం
- మిషన్ శక్తి పథకం కింద ఆస్పత్రులు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం

**అమరావతి**

రాజధాని అమరావతిలో శాశ్వత సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణాలకు సంబంధించి పనుల కోసం రూ.2,316 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులిచ్చింది. ఈ మేరకు శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రాజధాని - మిగతా3లో



### ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా

# జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకరణ

- తదుపరి హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆమె
- ప్రమాణం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**అమరావతి**

ఏపీ హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ చేత హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఏపీ హై కోర్టుకు బదిలీపై వచ్చారు. ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ - మిగతా3లో



## ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి

- కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీల దుకాణం
- కాంగ్రెస్‌వి అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే: మోదీ
- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోదీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపిన ప్రధాని

# రాజ్యాంగం ప్రజల గొంతుక

- గాడ్సే, వీర్‌సావర్క్‌ది కాదు
- 'సిద్ధాంతాల విషయంలో కాన్షీరామ్ ఎప్పుడూ రాజీపడలేదు'
- సంవిధాన్ సమ్మేళన్ కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ- కేంద్రంపై విమర్శలు
- అమెరికాలో దాఖలైన న్యాయపరమైన కేసు అదానీపై కాదు, బీజేపీపైనే



## ఏపీలో టైటానియం

# ఉత్పత్తి

- బీచ్‌శాండ్ మినరల్స్ ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం
- ప్రత్యేక పాలసీ తీసుకొచ్చేందుకు కూటమి సర్కార్ కసరత్తు
- పెట్టుబడులతో పాటు భారీగా ఉపాధి అవకాశాలు



**అమరావతి**

విమానాల తయారీ, రక్షణ సంబంధిత పరిశ్రమలు మొదలైన వాటిలో కీలకంగా ఉపయోగించే టైటానియం పిగ్మెంట్ మెటల్‌ను ఇకపై దేశీయంగానూ ఉత్పత్తి చేయాలని, దీనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్య వేదిక కావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందుకుగాను దీనికి సంబంధించిన ప్రయత్నాలన్నింటినీ ప్రారంభించింది. అయితే బీచ్‌శాండ్ మినరల్స్‌ను శుద్ధిచేసి వీటి నుంచి టైటానియం ముడి ఖనిజాన్ని తయారు చేసేంత వరకు సంబంధిత పరిశ్రమలన్నీ ఏపీలో ఏర్పాటయ్యే విధంగా చూసేందుకు ప్రభుత్వం ఇప్పటికే తన కసరత్తును ప్రారంభించింది. ఇందులో పెట్టుబడులను పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చినట్లయితే వాటికి పూర్తి సహకారాన్ని అందించే విధంగా బీచ్‌శాండ్ విధానాన్ని అందుబాటులోనికి - మిగతా3లో



## భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దు

- దేశంలో ఎల్‌పీజీ కొరత లేదు: కేంద్రం
- ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు 48వేల కిలో లీటర్ల కిరోసిన్
- కమర్షియల్ సిలిండర్ల ప్రాధాన్యతా పంపిణీ బాధ్యత రాష్ట్రాలదే
- వాణిజ్య వినియోగదారులంతా పీఎన్‌జీ కనెక్షన్లు తీసుకోవచ్చు
- భారత చమురు శాఖ కీలక ప్రకటన

## అమరావతిలో బిట్స్ పిలానీ

# 'ఏఐ ప్లస్ క్యాంపస్'




- నిర్మాణ ప్లాన్లు పరిశీలించిన మంత్రి లోకేశ్
- అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లు పరిశీలించిన మంత్రి లోకేశ్
- లోకేశ్‌ను కలిసి క్యాంపస్ ప్లాన్లు చూపించిన బిట్స్ పిలానీ ప్రతినిధులు
- క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్ కోర్సులు ఉంటాయన్న ప్రతినిధులు

**అమరావతి**

అమరావతిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బిట్స్ పిలాని ఏఐ ప్లస్ క్యాంపస్ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్?ను కలిసి బిట్స్ ఏఐ క్యాంపస్ ప్లాన్లను ప్రదర్శించారు. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఉంటాయని ప్రతినిధులు - మిగతా3లో

## తప్పనిసరి నెలసరి సెలవులపై పిటిషన్

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు. జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ వ్యాఖ్య
- నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే వారికి ఉద్యోగాలు ఇవ్వరు
- చట్టం చేస్తే తాము పురుషుల కంటే తక్కువ అన్న భావన మహిళల్లో కలిగే అవకాశం
- చట్టం ద్వారా నెలసరి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల కలిగే సామాజిక పరిణామాల గురించి ప్రధాన న్యాయమూర్తి ఆందోళన



# పాదయాత్రకు పక్కా ప్లాన్

**విజయవాడ :** దయాత్రకు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.

2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడుతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తున్నారు. 2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాదయాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా




రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్ర లో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి. కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి. అయితే ఈసారి అది వర్కౌట్ కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వం సైతం కలుగజేసుకుంటుంది. అటువంటి చర్యలను మూడు పార్టీలు అడ్డుకుంటాయి కూడా. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పై అనేక రకాల సందేహాలు ఉన్నాయి. వీటికి తోడు అనేక పాత కేసులు తెరపైకి వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చాలా ఇబ్బందికరమే. మరి జగన్మోహన్ రెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాలి.

# ఏపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

**విజయవాడ :** కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఏపీకి రిలీఫ్ దక్కింది. జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని పెంచడంతో లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది. కేంద్రం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన నీటిని అందించాలని టార్గెట్ పెట్టుకుంది. ఏపీలో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని సరిగా అమలు చేయలేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి వాటా నిధులు సరిగా ఇవ్వకపోవడం తో జలజీవన్ మిషన్ పనుల్లో ఆలస్యంకాగా.. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ పథకం గడువు 2024కే ముగిసింది. దీంతో జలజీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఈ పథకంపై ఫోకస్ పెట్టారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సమయంలో జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని 2028 వరకు పెంచాలని కోరారు. తాజాగా కేంద్ర కేబినెట్ ఈ జలజీవన్ మిషన్ పథకం గడువును 2028 వరకు పొడిగించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది. 2019లో కేంద్రం ఈ జలజీవన్ మిషన్ పథకాన్ని తీసుకొచ్చింది. ఆ సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 95లక్షల 53వేల 169 కుటుంబాలు ఉంటే.. ఏపీలో 32.18శాతం ఇళ్లకు కుళాయి సౌకర్యం ఉంది. అయితే గత ఐదేళ్లు పథకాన్ని సరిగా అమలు చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. కేంద్రం 2019-20 నుంచి 2024-25 వరకు ఈ పథకాన్నిఅమలు చేసేందుకు మొత్తం



రూ.16,855 కోట్లు కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,324 కోట్లు డ్రా చేసి రూ.2,316 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ఈ ఏడాది ఫిబ్రవరి 6 వరకు ఏకంగా 71లక్షల 52వేల 326 ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించారని చెబుతున్నారు.. అంటే దాదాపు 75శాతం వరకు ఇళ్లకు కుళాయిలు అందుబాటులోకి వచ్చినట్లు లెక్క. తాజాగా కేంద్రం జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 24,00,843 ఇళ్లకు ప్రయోజకనం కలగనుంది. ఈ ఇళ్లకు కూడా కుళాయి సౌకర్యం కల్పించే అవకాశం వచ్చింది. ఇప్పుడు ఈ పథకానికి సంబంధించి మిగిలిన నిధులతో.. మిగిలిపోయిన ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలు మాత్రమే 100శాతం గ్రామాల్లో ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించాయి.. మిగిలిన రాష్ట్రాల్లో పనులు జరుగుతున్నాయి.. దేశవ్యాప్తంగా చూస్తే ఏపీ 29వ స్థానంలో ఉంది. ఇప్పుడు పథకం కాలపరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో.. ఈ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు.

## మెజారిటీ మంత్రులకు ఉద్వాసన..

# ఈ ఐదుగురిక ఛాన్స్..

**విజయవాడ :** రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడిస్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసుకోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది. 2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయనున్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందా ళం అశోక్ ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది.



ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు. ఎన్నికలకు ముందు తన భార్యతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రవీణ్ పుల్లట చెప్పుకొస్తున్నారు. గతంలో ఎన్నికలకు ముందు టిడిపి కూటమికి అనుకూలమైన ఫలితాలు ఇచ్చారు ప్రవీణ్ పుల్లట. అవి నిజమని తేలాయి. అందుకే ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి ఆయన మాటలు.

## రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్

-మొదటిపేజీ తరువాయి

అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ ప్రతిపాదనకు ఆమోదం. ఎఫ్ఆర్‌ఏ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం. మిషన్ శక్తి కింద ‘ సఖీ నివాస్’ పేరుతో పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు. తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం తెలిపారు. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.

## ఏపీ హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకరణ

-మొదటిపేజీ తరువాయి

సింగ్ ఠాకూర్ ఏప్రియల్ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో అనంతరం ఏపీ హై కోర్టుకు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ వ్యవహరించనున్నారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండిగఢ్ కాగా పంజాబ్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బీ, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయవాదిగా పంజాబ్ హర్యానా హై కోర్టు లో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2014 మార్చి 31న పంజాబ్ హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. ఈకార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో బిట్స్ పిలానీ ‘ఏఐ ప్లస్ క్యాంపస్’

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఈ క్యాంపస్?పై వచ్చే ఐదేళ్లలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెడతామని చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నట్లు వివరించారు. నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామన్నారు. అమరావతి బిట్స్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్?గా ఉండబోతోందని వెల్లడించారు.

### మంత్రి లోకేశ్ సంతృప్తి

అధునాతన సాంకేతికలతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు కూడా ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు బిట్స్ ప్రతినిధులు తెలిపారు. బిట్స్ నిర్మాణ ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బిట్స్ పిలాని ప్రతినిధులు అంతకుముందు మంత్రి నారాయణను కలిశారు. అమరావతి క్యాంపస్?లో నిర్మించే భవనాల డిజైన్లను మంత్రి నారాయణకు వివరించారు. రెండున్నరేళ్లలో మొదటి దశ అడ్మిషన్లకు సిద్ధం చేస్తామని మంత్రికి తెలిపారు. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కనే 70 ఎకరాల్లో బిట్స్ క్యాంపస్ నిర్మాణం కానుంది.

### 7000 మంది విద్యార్థులకు అవకాశం

అమరావతిలో ఏఐ ప్లస్ క్యాంపస్ ఏర్పాటు చేయనున్నట్లు బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్-బిట్స్ విశ్వవిద్యాలయ కులపతి, పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 7000 మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా కేంద్రాన్ని తీర్చిదిద్దుతామని, 2027 నుంచి ప్రవేశాలు ప్రారంభిస్తామని తెలిపారు. అమరావతి క్యాంపస్‌ను ఆధునిక సాంకేతిక విద్యాకేంద్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కృత్రిమ మేధ, డేటాసైన్స్, రోబోటిక్స్, కంప్యుటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులకు ప్రాధాన్యమిస్తామని వెల్లడించారు.

### రూ.1,000 కోట్ల పెట్టుబడులు

స్మార్ట్, సుస్థిర మౌలిక సౌకర్యాలతో 2 దశల్లో 7000 మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా కేంద్రాన్ని రూపొందిస్తామని కుమారమంగళం బిర్లా అన్నారు. అమరావతిలో వచ్చే 5 ఏళ్లలో 1000 కోట్ల రూపాయల పెట్టుబడి పెడతామని ప్రకటించారు. అమరావతిలో బిట్స్ క్యాంపస్ ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని వెల్లడించిన కుమారమంగళం బిర్లా తక్కువ ధరకే భూములిచ్చారని తెలిపారు. అమరావతి క్యాంపస్ సీఎం దార్శనికతను ప్రతిబింబించేలా ఉంటుందని అన్నారు. గ్రీన్ బిల్డింగ్స్, పునరుద్పాదక విద్యుత్ విధానాలతో నిర్మాణాలు చేస్తామని పేర్కొన్నారు.

### 70 ఎకరాలు కేటాయింపు

బిట్స్ అమరావతి క్యాంపస్ ఏర్పాటుకు సీఐర్?డీఏ 70 ఎకరాలు కేటాయించింది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో స్థలం కావాలని బిట్స్ కోరింది. తమ సంస్థ భవనాలనూ ఆలయ నమూనాలో నిర్మిస్తామని తెలిపింది. దీంతో వారు కోరిన ప్రాంతంలోనే ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇటీవల సీఎం చంద్రబాబు వద్ద కూడా దీనిపై చర్చ జరిగింది. బిట్స్ క్యాంపస్ నమూనాలను ఆయన పరిశీలించారు.

## ఏపీలో టైటానియం ఉత్పత్తి

-మొదటిపేజీ తరువాయి

తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు టైటానియం పిగ్మెంట్ మెటల్?ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఇలిమనైట్‌ని వేరుచేసి ఎగుమతి: బీచ్?శాండ్ తవ్వకాలను చేసినట్లయితే అందులో 90 శాతం వృథా శాండ్ ఉంటుంది. ఇక మిగిలినటువంటి 10 శాతంలో ఇలిమినైట్, రూటైల్, గార్నెట్, సిలిమనైట్, జిర్కాన్, మోనజైట్ వంటి తదితర ఖనిజాలు లభ్యమవుతాయి. ఒకవేళ వీటిని వేరుచేయాలంటే మినరల్ సెపరేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం మాత్రం ఇలిమనైట్?ని వేరుచేసి ఒడిశా, తమిళనాడు, కేరళ నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రముఖ దేశాలైన చైనా, జపాన్, రష్యా వంటి చోట్ల ఇలిమనైట్?ను శుద్ధిచేసి, కీలకమైనటువంటి టైటానియం పిగ్మెంట్ మెటల్?ను తయారుచేస్తున్నారు. అదే విధంగా ఆ టైటానియం మెటల్?ను మనం పలు దేశాల నుంచి తిరిగి మళ్లీ దిగుమతి చేసుకుంటున్నాం. దీంతో ఇలిమనైట్?ను శుద్ధిచేసి ప్లాంట్ ఇక్కడే ఏర్పాటు చేసి ఇచ్చోటే ముడి టైటానియం పిగ్మెంట్ మెటల్ తయారయ్యే విధంగా చూడాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇక ఒడిశాలో ఇండియన్ రేర్? ఎర్త్ మినరల్ (ఐఆర్?ఈఎల్) కు చెందిన బీచ్?శాండ్ మినరల్స్ సెపరేషన్ ప్లాంట్?ను తాజాగా గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్? కుమార్ మీనా ఉన్నతాధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. కేంద్ర ప్రకటనతో చిగురించిన ఆశలు: తమిళనాడు, కేరళలో ఉన్న ప్లాంట్లతో పాటుగా విదేశాల్లోని టైటానియం ప్లాంట్లను సమగ్రంగా పరిశీలించాల్సిందిగా అధికారులు భావిస్తున్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్?లో ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళ స్టేట్స్?లో రేర్ ఎర్త్ మినరల్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించింది. బీచ్?శాండ్?లోని ఉన్నటువంటి కొన్ని ఖనిజాలు రేర్ ఎర్త్ మినరల్స్ కిందకు వస్తాయి. ఇందులో పెట్టుబడులను పెట్టే సంస్థలకు కేంద్రం అనేకమైన రాయితీలను అందించనుంది. దాంతో వాటిని రాష్ట్రప్రభుత్వం పుణికుపుచ్చుకుని ఏపీలోనే వీటి ప్లాంట్?లు ఏర్పాటయ్యే విధంగా చూసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. దీనివలన రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావడంతో సహా భారీగా ఉపాధి అవకాశం సైతం పుష్కలంగా లభిస్తాయి. 16 బీచ్‌శాండ్ బ్లాక్‌లను గుర్తించిన ప్రభుత్వం: ముఖ్యంగా ఏపీలోని శ్రీకాకుళం నుంచి కృష్ణాజిల్లా వరకు 16,600 హెక్టార్ల పరిధిలో 16 బీచ్?శాండ్ బ్లాక్‌లను రాష్ట్రప్రభుత్వం గుర్తించింది.

# ఈద్గాల ముస్తాబు



**బనగానపల్లె(ప్రతినిధి)ప్రజాజ్యోతి మార్చి =13...**బనగానపల్లె నియోజకవర్గం లోని ముస్లింల పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఈద్గాలు ముస్తాబవుతున్నాయి ఈ నెల21 న ఈదుల్ ఫీతర్ సందర్భంగా అయా పార్ధనా మందిరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస ధీక్షలు ఆచరించి నెలవంక్క కన్పించిన మరుసటి రోజున పండగ నిర్వహించనున్నారు నియోజకవర్గంలోని పట్టణంలో పట్టణంలోని గ్రామాలల్లో ఈద్గాలను రంజాన్ పర్వదినానికి ముస్తాబు చేస్తున్నారు

# గ్యాస్ బుక్ చేసుకున్న 3 రోజులకు డెలివరీ




**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి 13 :** బనగానపల్లె నియోజకవర్గంలో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నా డెలివరీ కాకపోతే వినియోగదారులు ఫిర్యాదు చేయాలని ఆయిల్ కంపెనీలు సూచించాయి. కేంద్రం కొత్త నిబంధనల ప్రకారం బుకింగ్ చేసిన తర్వాత సుమారు రెండున్నర రోజుల్లో సిలిండర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది.
డెలివరీ ఆలస్యం అయితే వెంటనే ఇ క్రిద్ది నంబర్లకు పోన్ చేయండి
ఇండేన్ గ్యాస్ వినియోగదారులు 1800-2333-555 లేదా 7718955555 కు
భారత్ గ్యాస్ కస్టమర్లు 1800-22-4344 లేదా 7715012345 కు
హ్రా గ్యాస్ వినియోగదారులు 1800-2333-555 లేదా 9493602222కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# సివిల్ సప్లయిస్ హమాలీలకు సకాలంలో జీతాలు చెల్లించాలి

## ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల




**మదనపల్లె మార్చి 13 ప్రజా జ్యోతి :** జిల్లాలో సివిల్ సప్లయిస్ శాఖలో పనిచేస్తున్న హమాలీలకు ప్రతీ నెల జీతాలు చెల్లించడంలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం అన్యాయమని, హమాలీలకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల డిమాండ్ చేశారు.సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మదనపల్లి సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ కుటుంబాలను పోషించుకునే ఈ కార్మికులు జీతాలు ఆలస్యం కావడంతో నెల నెలా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ఇప్పటికే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి , జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. హమాలీల శ్రమపై ప్రభుత్వ గోదాములు నడుస్తున్నప్పటికీ వారికి కనీస గౌరవం ఇవ్వకపోవడం , సకాలంలో జీతాలు చెల్లించకపోవడం దురదృష్టకరం అన్నారు.కావున జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సివిల్ సప్లయిస్ హమాలీలకు ప్రతీ నెల సకాలంలో జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో కుమార్ అయూబ్ భాష నరసింహులు అంజి దిలీప్ కుమార్ రఫీ భాష కార్మికులందరూ పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో!.. కొబ్బరికాయ విక్రయవేలం పాటనిర్వహణ!..

## శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..



**వి.ఆర్.పురం,మార్చి13(ప్రజాజ్యోతి)**శ్రీ రామగిరిపంచాయతీలోని,శ్రీరామగిరి గ్రామం లో,ఆ లయ ప్రాంగణంలో కొబ్బరికాయ అమ్మకం పాట,లడ్డు ప్రసాదాల,విక్రయపాట నిర్వహి ంచామని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,వివ రించారు. శుక్రవారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో,శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సాయిబాబు, నేతృత్వంలో బహిరం గవేలం నిర్వహించారు. ఈవేలంలో కొబ్బరికాయల విక్రయపాటను సీతంపేట గ్రామానికి చెందిన పెదపెట్ల పవన్ కళ్యాణ్, 1,26,000/- వేల రూపాయలకు పాటను దక్కించుకున్నారు.అదేవిధంగా లడ్డు,ప్రసాదాలు విక్రయాల పాటను,శాఖ మాధవి,భద్రాచలం 50,000/-వేలరు రూపాయలకు దక్కించుకు న్నారని,శ్రీరామగిరి దేవస్థానంచైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,పేర్కొన్నారు. ఈకార్యక్రమ ంలోతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఉప సర్పంచ్ కొడిసెల దుర్గారావు, బీరక సూర్య ప్రకాశరావు,సి.పి.ఎం,పార్టీ నాయకులు, కమ్మచిచ్చు సత్యనారా యణ,గుండెపూడి లక్ష్మణరావు, నెర్రిబోయిన రాజు, జనసేన నాయకులు పెద పెట్ల పవన్ కళ్యాణ్,దేవాలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు,ఆలయ సిబ్బంది కొండబాబు,వెంకన్న దొర,కూటమి నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం జగతికి అనర్థం!

**మార్చి13: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్:**
గత కొన్నాళ్లుగా
ఎక్కడ విన్నా..
ఏది చూసినా..
యుద్ధం యుద్ధం యుద్ధం అన్నమాటే...
మామూలుగా యుద్ధాలకు దారితీసేది
సరిహద్దు సమస్యలు..
సైద్ధాంతిక వైరుధ్యాలు..
ఆర్థిక అంతరాలు..
ఇవన్నీ కా"రణాలు" కావచ్చునేమో కాని..
వీటన్నిటినీ మించినది
ఆధిపత్య కాంక్ష..
ఆర్థికంగా..సాంకేతికంగా
అభివృద్ధి చెందిన దేశాలు
తమకు కొన్ని విషయాల్లో కిట్టని దేశాలపై
దాడులు..యుద్ధాలకు తెగబడి ఆ దేశాలను
తమ ఆధిపత్యంలోకి
తెచ్చుకునే ప్రయత్నమే
యుద్ధం..కొన్ని దేశాలు
చిన్నవైనా గాని వాటి అధీనంలో ఉండే అత్యంత విలువైన వనరులను
తమ వశం చేసుకునే
భయంకరమైన కుట్రకు
మరోపేరు కూడా యుద్ధమే.

ప్రస్తుత తరుణంలో ప్రపంచంలో జరుగుతున్న
యుద్ధాలకు ఇలాంటి వక్ర బుద్ధులే ప్రధాన కారణం..

సరే..ఆయా దేశాల అధినేతలు..పాలకులు..
ప్రభుత్వాలు..ఆ సంగతులు
ఎలా ఉన్నా యుద్ధాల కారణంగా ప్రధానంగా
ఈ మొత్తం ప్రక్రియలతో
అస్సలు సంబంధమే ఉండని
పౌరులు...వారు ఏ దేశం వారైనా గాని..యుద్ధాల మూలంగా
జనం ప్రాణభయంతో పాటు
ఆర్థిక సమస్యలు..
నిత్యావసరాల కొరత..
ప్రశాంతత లేమి..
భవిష్యత్తుపై ఆందోళన..
ఇలాంటి ఎన్నో సమస్యలకు
గురి కాక తప్పదు.

యుద్ధంలో ప్రత్యక్షంగా పాలు
పంచుకుంటున్న దేశాలు మాత్రమే గాక..సంబంధం ఉండని దేశాల్లో కూడా
ఈ ఆందోళనలన్నీ తప్పదు..
ఇప్పుడు జరుగుతున్నది అదే..యుద్ధాల ప్రభావం ప్రపంచం



మొత్తంపై కనిపిస్తోంది..అసలు ఈ పరిస్థితి మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా..
చాలా మందిలో ఇదే భయం.
అంతవరకు వెళ్ళకున్నా కొన్ని దేశాల్లో అప్పుడే పౌర జీవనం
అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.
ముఖ్యంగా రవాణా.. ఇంధన రంగాలు కొన్ని దేశాల్లో అప్పుడే కుదేలవుతున్నాయి.
ఇదే పరిస్థితి ఇంకొన్నాళ్ళు
సాగితే అప్పుడు ఏంటి..!?
ప్రపంచం ఎలా ఉండబోతోంది..
జనం ఎలా తట్టుకోగలుగుతారు..
ప్రభుత్వాలు ఎలా ఎదుర్కొంటాయి..??

ఈ యుద్ధాలు మనకి చాలా విషయాలు చెబుతున్నాయి.
దేశాల బలాబలాల గురించి
పెద్దగా అవగాహన ఉండని
జనం ఏమనుకుంటారంటే
అమెరికా తలచుకుంటే
ఏ దేశాన్నయినా క్షణాల్లో
నామరూపాలు లేకుండా చేసేస్తుందని..

అవతల ఉన్నది ఎంత పెద్ద దేశమైనా వార్ ఎప్పుడూ
వన్ సైడ్ కాదని చరిత్ర చాలాసార్లు చెప్పింది.
కువైట్..ఇరాక్ అతి సమర్థంగా
ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న వాస్తవాన్ని మనం చూసాం.

ఇప్పుడు తాజా పరిస్థితుల్లో కూడా యుద్ధాలు ఎక్కడా
ఏకపక్షంగా జరిగిపోవడం లేదు..ఆలా జరుగుతూ ఉంటే
మొదలైన ఒకటి రెండ్రోజుల్లోనే
కథ పరిసమాప్తం అయిపోయి ఉండేది.!

సరే..వర్తమాన భీకర సంగ్రామాల్లో ఎవరిది పై చేయి
అవుతుంది..ఏ దేశం ఆధిపత్యం సాధిస్తుంది..
ఏ దేశం నామరూపాలు లేకుండా అయిపోతుంది..
అన్న విషయాలను ప్రస్తుతానికి కాలానికే
వదిలిపెట్టినా..ప్రపంచం మొత్తం యుద్ధ ప్రభావంతో
అల్లాడుతూ ఉందనేది తిరుగులేని వాస్తవం..

అభివృద్ధి..
ఇది జరగడానికి సంవత్సరాలు..దశాబ్దాలు..
శతాబ్దాల పర్యంతం పోరాటం తప్పదు..

కానీ ఒక్క పోరాటం ఈ మొత్తం అభివృద్ధి క్షణాల్లోనో..
రోజుల్లోనో నాశనం అయిపోతుంది..

ఈ క్లిష్ట సమయంలో
ప్రపంచానికి కావలసింది..

సహనం..సంయమనం..
ధైర్యం..నిబద్ధత..

పాలకులు తెలుసుకోవాల్సింది..
నాశనం చేయడం సులువని..
నిర్మించడం కష్టమని..

యుద్ధం కంటే శాంతి.. సామరస్యత చాలా విలువైనవని..
ఏ దేశ ప్రజలైనా వాటినే కోరుకుంటారని..

నిజానికి..
యుద్ధం గెలవడం కంటే..
యుద్ధాన్ని నిలువరించడమే
అతి పెద్ద విజయమని
ప్రపంచంలోని ప్రతి దేశం..
ప్రతి ఏలిక తెలుసుకోవాలి.

అంతటి శ్రీకృష్ణుడు కూడా యుద్ధాన్ని
నిలువరించలేకపోయాడనే సూత్రాలను వల్లె వేయొద్దు..
అది నాటి కాలమాన పరిస్థితులను అనుసరించి..
అయినా..ధర్మస్థాపన జరిగింది అనుకున్నా..
అప్పుడైనా..ఇప్పుడైనా..
ఆమాటకొస్తే ఎప్పుడైనా యుద్ధం వినాశానికే
దారితీస్తుందనేది
నిజం.. నిజం..నిజం!

## మండిపల్లి కుటుంబ అభిమాని,టిడిపి సీనియర్ నాయకుడు రఘుపతి నాయుడు భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మౌర్య రెడ్డి



**రాయచోటి మార్చి 13 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గం రాయచోటి రూరల్ మాధవరం గ్రామంలో గల టిడిపి సీనియర్ నాయకుడు మరియు మండిపల్లి కుటుంబ వీరాభిమాని మూడి రఘుపతి నాయుడు ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక గాయానికి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు టిడిపి యువ నాయకుడు మిన్నం మౌర్య రెడ్డి.ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు కసినేని మహేంద్ర , గ్రామ టిడిపి నాయకులు కసినేని వీరమల్లు నాయుడు,పేయల జయ నాయుడు. పేయల జయశేఖర్ నాయుడు, కసినేని రఘునాథ నాయుడు, రంగారెడ్డి, ముడి రామాంజనేయులు, ముడి శ్రీనివాసులు, శేఖర్, ఇనయతుల్ల, ఐటిడిపి మండల అధ్యక్షుడు రామ్ మోహన్, దాన్నికోట రామ్ మోహన్, సునీల్ రాయల్, పత్తికాని రామచంద్ర, కృష్ణారెడ్డి, ముడి మనోహర్ నాయుడు, ముడి రత్నమయ్య,ఎర్రి విశ్వనాథ నాయుడు, ఎర్రి మల్లేశ్వర నాయుడు కూడా పాల్గొన్నారు.

# అందరూ ఆహ్వానితులే!..

## ముస్తాబౌతున్నరాజుల స్వామి!..పందిరికార్య క్రమం!..



**వి.ఆర్.పురం,మార్చి13(ప్రజాజ్యోతి)**దశమి శుక్రవారం రాజుల స్వామిపందిరి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ ప్రధాన పూజారి సారా పాండు రాజు,తెలియజేశారు.శుక్రవారం ఈసందర్భాన్నిపురస్కరి ంచుకుని,15.3.2026.అనగా ఆదివారం రోజున రాజుల స్వామి వారిని, పూజారిఇంటివద్ద నుంచి తీసుకొని,గణచారులు కుల పెద్దలు,భక్తులు ,గ్రామస్తులు కలిచి నగిడివద్దకుతీసుకొనివస్తారు.రాజుల స్వామివారిని అలంకరిస్తారు.భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.డోలు,సన్నాయి, డప్పులుతో ధూప,దీప,నైవేద్యాలు, రాజులస్వామి, వార్లుక సమర్పిస్తారని ఆలయ పూజారి సారా పాడు రాజు,వివరించారు.ఈకార్యక్రమలో భక్తజనులు పాల్గొని,జయప్రదం చేయాలని,రాజులస్వామి ఆలయ పూజారి సారా పాండు రాజు,కోరిపార్దిస్తున్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే వసంత..!!





**జి.కొండూరు:( ఫిబ్రవరి 13,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శుక్రవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రీ అంబర్స్ మెంట్ చెక్కులను, లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ. సి)లను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 120 లబ్ధిదారులకు తాజాగా రూ.92,39,079లు ఆర్థిక సాయం మంజూరైనట్లుఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడతూ...రెడ్డిగూడెం మండలంలోని 13 మందికి రూ.4.71లక్షలు, మైలవరం మండలంలోని 28 మందికి రూ.12.87 లక్షలు, జి.కొండూరు మండలంలోని 24 మందికి రూ.16.50 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 14 మందికి రూ.6.04లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని 16 మందికి రూ.11.31 లక్షల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 95 మందికి రూ.51.45లక్షల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఇవి కాక 25 మందికి రూ.40.93లక్షల ఎల్.ఓ.సిలు కూడా మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బారు'లో ఎమ్మెల్యే వసంత.!





**జి.కొండూరు:( ఫిబ్రవరి 13,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు శుక్రవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బారు) లో పాల్గొన్నారు.మొత్తం 50 మంది ఆర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు 'ప్రజాదర్బారు' కార్యక్రమ నిర్వహణ దర్పణం పడుతోందని అన్నారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని,ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు,



రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ గారు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడ వచ్చే సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగానే ఇళు ,, ఇళ్ల స్థలాలు, ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు, దివ్యంగుల సర్టిఫికెట్లు మంజూరు, వివిధ రెవెన్యూ సేవలు, పోలీసు సేవలకు సంబంధించి అర్జీలు అందచేశారు.ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా ఎమ్మెల్యే వసంత విని ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత ను కలసిన సీఐ లు...!!




**జి.కొండూరు:( మార్చి 13,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం జియో ఎమ్మెల్యే వసంత ను ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం, మైలవరం సీఐ కె.కిషోర్ బాబు,లు గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.

## మర్రివీడు లో ముద్రగడ గిరిబాబు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్: బి ఎస్ వి ప్రసాద్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు ఈరోజు ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో పర్యటించారు గ్రామానికి చేరుకున్న గిరిబాబు కి వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలోని సఖిరెడ్డి గాంధీ నివాసానికి చేరుకుని గాంధీ ని వారి కుటుంబ సభ్యుల్ని గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు సఖిరెడ్డి బుజ్జి , సఖిరెడ్డి గాంధీ గిరిబాబు ని సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల వైసీపీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ , సఖిరెడ్డి బుజ్జి , వీరంరెడ్డి రామకృష్ణ , గునుపూడి కొండబాబు ,మోటుకూరి ధర్మరాజు, మూలపర్తి చిన్నశ్రీనూ ,మూలపర్తి అప్పారావు, నానిశెట్టి లోవరాజు , సింభోతుల రాజుబాబు , గుమ్ములూరు వెంకటరమణ ,ములగపాటీ రమేష్ రాజు, గొల్లపల్లి కాశీ ,వై సి పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటుకున్న ఫ్లోరిడాలో స్థిరపడిన 2002 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి

### మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ పోతురాజు ప్రసాద్

**శ్రీ సత్య సాయి జిల్లా:ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 13:శ్రీ సత్య సాయి జిల్లా : బ్యూరో అంజి:**పదవ తరగతి పరీక్ష రాసే పిల్లలకు అట్టలు పెన్నులు ఏడు రకాల పరీక్ష రాసే సామాగ్రి పంపిణీ చేసిన కన్నతల్లి లాంటి పాఠశాలకు పూర్వ విద్యార్థుల కృతజ్ఞతాభివందనం లేపాక్షిలోని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల కన్నతల్లి లాంటిదని నా మాతృసంస్థపై తమకున్న అచంచలమైన ప్రేమను చాటుకుంటూ అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడిన 2002 బ్యాచ్ పూర్వ విద్యార్థి ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు అండగా నిలిచారు తాము చదువుకున్న విద్యాక్షేత్రం పట్ల కృతజ్ఞతతో పరీక్షలకు సిద్ధమవుతున్న తమ్ముళ్ల వంటి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ మొత్తం 7 రకాల పరీక్షకు అవసరమైన వస్తువులతో కూడిన పరీక్ష కిట్లను తన గురువులు అయిన పోతురాజు ప్రసాద్ చేతుల మీదుగా అందజేయాలని కోరగా అదేవిధంగా ఒకప్పటి గురువు ఇప్పటి రిటైర్డ్ ప్రిన్సిపాల్



మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు పోతురాజు ప్రసాద్ వస్తువులు అన్నీ విద్యార్థులకు ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా అధ్యక్షుడు పోతురాజు ప్రసాద్ సేవలు వెలకట్టలేనివి పదవీ విరమణ చేసినా విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ మానవతా విలువ లకు నిలువెత్తు రూపంగా నిలుస్తున్న ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శనీయమని వక్తలు ఘనంగా కొనియాడారు ప్రస్తుత ప్రిన్సిపాల్ పి సుందర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ డివిజనల్



ట్రెజరర్ గొల్లపల్లి నాగేంద్ర సభ్యులు కిష్టప్ప అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా పూర్వ పాఠశాల తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ రామాంజనేయులు పూర్వ విద్యార్థి శ్రీనివాసులు అల్యూమ్ని సభ్యులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్నా తమ మూలాలను మరువని దాతలను, విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న ప్రసాద్ మరియు ఇతర అతిథులను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది

## కానిస్టేబుల్ ఓబులేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు పంపిణీ



**గుంతకల్లు మార్చి 13 (ప్రజా జ్యోతి):** మండలంలోని ములకలపెంట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, శుక్రవారం రోజున పదో తరగతి విద్యార్థులు స్థానిక పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కసాపురం పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ ఓబు లేష్ తన సొంత ఖర్చులతో సోమవారం రోజున పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాసే విద్యార్థులకు, ఎగ్జామ్స్ పాడ్, మరియు పెన్నులను, స్థానిక గుంతకల్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలముని చేతుల మీదుగా దాదాపుగా 65 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై బాలముని, కానిస్టేబుల్ ఓబులేష్ పదో తరగతి విద్యార్థులను ఉద్దేశిం చి మాట్లాడుతూ ఇన్ని రోజులు మీరు పడిన కష్టానికి తగిన ఫలితం పొందే కాలం ఆసన్న మైందని, పరీక్షా సమయంలో ఎటువంటి ఆలోచనలకు, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, పరీక్షలు బాగా రాసి విజయానికి తొలిమెట్టు ఈ పదవ తరగతి పరీక్షలని, అందరూ మంచి మార్కులతో విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలియ జేశారు. మరి ముఖ్యంగా రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నందువలన ప్రతి ఒక విద్యార్థి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే నంద్యాల.



**మార్చి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం కామనూరు గ్రామం నందు పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా మొదటగా పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి అనిత ,ప్రొద్దుటూరు అగ్రికల్చర్ ఏవో వరహరి,రాజుపాలెం అగ్రికల్చర్ ఏవో రామకృష్ణారెడ్డి, కామ నూరు గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణలో ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్న అన్నవరం పోలీసులు





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి ఎస్ వి ప్రసాద్ :** శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి అని ఇచ్చిన ఉత్తర్వులపై పెద్దాపురం ఇంచార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మరియు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి అయిన శ్రీ కే వి సత్యనారాయణ ఆదేశాలతో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు సూచనల మేరకు అన్నవరంలో, కత్తిపూడి లో ఆర్టీసీ బస్టాండ్ ముందు స్పీడ్ బ్రేకర్లు వేయించడం జరిగినది గతంలో ఒక సంవత్సర కాల వ్యవధిలో ఈ ప్రదేశంలో 8 యాక్సిడెంట్లు జరిగి అందులో నలుగురు చనిపోవడం 13 మందికి గాయాలు తగలడం జరిగినది. ఈ విషయమై పై ప్రమాద నివారణ చర్యలు కారణంగా ఈ ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. కావున స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ప్రజలందరూ కొత్తగా ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్స్ ని గమనించి నెమ్మదిగా వెళ్లవలసిందిగా అదేవిధంగా ప్రతి వాహనం కూడా స్పీడ్ బ్రేకర్స్ ఉండడం వల్ల స్లో అవడంవల్ల ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.

# నేడు జాతీయ లోక్ అదాలత్!

### జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు.

### శనివారము "జాతీయ లోక్ అదాలత్ ను" వినియోగించుకోండి సత్వర న్యాయం పొందండి.



**మార్చి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో 14-03-2026 వ తేదీన ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించబడుతుంది. జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 5, ప్రొద్దుటూరు నందు 3, రాజంపేట నందు 2, రాయచోటి నందు 3, బద్వేల్ నందు 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు మరియు రైల్వే కోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను రాజీ చేసుకుని సత్వర న్యాయ సహాయం పొందవచ్చును.

## ఈరోజు ఆళ్లగడ్డలోని కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్)



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి = 13 (మదుసుదన్ రెడ్డి రిపోర్టర్) :** ఆళ్లగడ్డ పట్టణంలో గ్రీవె న్స్కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. ప్రజలు తమ సమస్యల నిమిత్తం కార్యాలయాలకు వచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి, పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశాను.మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. ఆళ్లగడ్డ అభివృద్ధి లక్ష్యంగా, మీ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కోవొత్తులతో నివాళులు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి = 13 జి.మదుసుదన్ రెడ్డి :** ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడిని ఖండిస్తూ, పాఠశాల జరుగుతుండగా 160 మంది బాలికలు ఇజ్రాయిల్ అమెరికా దాడిలో మరణించిన వారికి నివాళిగా, యుద్ధం ఆపాలని నినదిస్తూ ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు నిర్వహించారని ఎఫ్ఎస్ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధం వద్దు ప్రపంచం శాంతి కావాలని, మానవ మనుగడ అభివృద్ధి కావాలని వారన్నారు,యుద్ధలా వల్లన ఆర్థిక సంక్షభం, ప్రాణ నష్టాలు తప్పా ప్రజా సంక్షేమం ఉండదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు తదితరులు పాల్గొన్నారు

## మీ కోసం రోటరీ ప్రజా వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇర్ఫాన్.



**మార్చ్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శుక్రవారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా, ప్రొద్దుటూరులోని "మీ కోసం రోటరీ వైద్యశాల" ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ వైద్యశాలలో ప్రజలకు ఓపి ఫీజు కేవలం రూ. 30, రక్త మరియు వైద్య పరీక్షలు అతి తక్కువ ధరలకే అందిస్తున్నారు మరియు మందులు 20-70శాతం వరకు తగ్గింపు ధరల్లో అందుబాటులో ఉంటాయి. ఈ సౌకర్యాలు ప్రొద్దుటూరు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇర్ఫాన్ భాషా, వైద్యశాల సంస్థాపకుడు మాకం సురేష్ బాబును అభినందించి, ప్రజలకు సేవ చేయడానికి ఆయన తీసుకున్న ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ విధమైన సేవా ప్రయత్నాలు సమాజానికి గొప్ప మేలు చేస్తాయని, స్ఫూర్తిదాయకమైన ఉదాహరణని అందిస్తాయని అన్నారు. మీ కోసం రోటరీ వైద్యశాల ప్రారంభం, ప్రొద్దుటూరు ప్రజలకు సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో ఒక మైలురాయి సాధన అని చెప్పవచ్చు అని ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు అలాగే రాజుపాలెం మరియు ప్రొద్దుటూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం.



**రుద్రవరం మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం లో 16వ తారీకు జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమని ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ముందస్తుగా రుద్రవరం పోలీస్ స్టేషన్ లో 10వ తరగతి పరీక్ష పత్రాలను భద్రపరచినట్లు పేర్కొన్నారు. రుద్రవరం కు సంబంధించి శ్రీ కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల అలాగే నరసాపురం సెయింట్ థామస్ మార్తోమా స్కూళ్లను 10వ తరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలలో సుమారు 432 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి తో పాటు వైద్య సేవలు అందించడం కోసం పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ వారి 144 సెక్షన్ అమలులో ఉంటు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులుపరీక్ష కంటే ముందుగానే పరీక్ష కేంద్రాల లో ఉండాలని ఎంఈఓ తెలిపారు.

## అన్నదాత సుఖీభవ చెక్కులను 2807 మంది రైతులకు అందజేసిన జమాల్ ఖాన్..





**చింతూరు.మార్చి. 13 ప్రజా జ్యోతి :** అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ మండల వ్యాప్తంగా ఉన్న 2807 మంది రైతులకు ఒక్కొక్కరికి 6000 రూపాయలు చొప్పున మొత్తం 1. 68 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ ఏవో రాజకుమార్, మాజీ సర్పంచ్ సోడి శ్రీనివాసరావు, జాఫర్, మొట్టు శీ రాజయ్య, ప్రసన్న సంబంధిత అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రైతుల పక్షపాతి

### - జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు



**( నార్పల, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 13) :** అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇప్పటికే రెండువిడతల్లో రూ. 6,309 కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేసింది. మూడవ విడత కింద ఈ రోజు అన్నదాత సుఖీభవ డబ్బులు తాజాగా రైతుల ఖాతాల్లో రూ. 2675.97 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రైతుల పక్షపాతి పార్టీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు 90% సబ్సిడీతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేస్తున్నారన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో సెల్ఫోన్ ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్ పనిచేసే విధంగా సబ్సిడీతో మంజూరు చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి లో ప్రధాన్ మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం నిధి కార్యక్రమం

**ఎమ్మిగనూరు మార్చ్ 13(ప్రజాజ్యోతి ):** మండలం పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం నిధి కార్యక్రమంలో మొత్తం 167 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల సమతుల్య వినియోగం, నేల పరీక్షల ప్రాముఖ్యత, పంటల పోషక నిర్వహణ మరియు సమగ్ర పంట నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, భారత ప్రభుత్వము రైతుల అభివృద్ధి కోసం ప్రారంభించిన ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సాంకేతిక సలహాలు మరియు వివిధ వ్యవసాయ సేవలను ఒకే వేదికపై అందించేందుకు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ పద్ధతులు, సమగ్ర పురుగు-రోగ నిర్వహణ, సేంద్రియ పదార్థాల వినియోగం వంటి శాస్త్రీయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు. రైతులు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శనలు మరియు సాంకేతిక మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు పంటల పోషక నిర్వహణ, ఎరువుల సరైన వినియోగం మరియు ప్రభుత్వ పథకాలపై అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు యువ నిపుణులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రాజానగరం హైస్కూల్లో సరస్వతి పూజ సందర్భంగా కోలాటం.

### వివిధ సంస్కృతిక కార్యక్రమంలో సందడి చేసిన విద్యార్థిని విద్యార్థులు

**శిరివెళ్ళ మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఆత్మీయ వేడుకలు సరస్వతి పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి అధ్యక్షతన కోలాటం గురువు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. వివిధ పరిమళ పుష్పాలతో సరస్వతి దేవి విగ్రహాన్ని అందంగా చేసి అలంకరించారు. అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి, జానపద, పాటలతో ఆడుతూ పాడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టు అయింది .వీటివల్ల కండరాల బలాన్ని పెంచి, ఏకాగ్రతను పెంచుతాయి. కోలాటం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తిలకరించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులుపాల్గొన్నారు.





## రాజమండ్రిలో జరిగే రాష్ట్ర 6 వ మహాసభలను విజయవంతం చేయాలి

### ఎఐటియుసి జిల్లా నాయకులు కామ్రేడ్ షేక్ నాసర్ వలి

**కనిగిరి మార్చి 13 ప్రజాజ్యోతి :** ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయుసి రాజమండ్రిలో జరిగే రాష్ట్ర 6 వ మహాసభలను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా నాయకులు కామ్రేడ్ షేక్ నాసర్ వలి అన్నారు. శుక్రవారం గార్లపేట బస్టాండ్ లోని దరిశి చెంచయ్య భవనం నందు చలో రాజమండ్రి రాష్ట్ర మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షేక్ నాసర వలి మాట్లా డుతూ కార్మికుల హక్కుల కోసం ఎఐటీయుసి అనేక పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు. కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైనటువంటి 44 కార్మిక చట్టాలను మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని ద్రోహం చేశారన్నారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలన్నారు. 60 సంవత్సరాల నిండిన కార్మికులను తొలగిస్తే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలన్నారు. రిటైర్డ్, మరణించిన కార్మి కుల కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా అనుగుణంగా సిబ్బందిని పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను అప్కాస్ నందు నమోదు చేసి జీతాలు చెల్లించాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులను స్కిల్డ్, సెమి స్కిల్డ్, హై స్కిల్డ్ విభాగాలుగా విభజించి జీతాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి, గంగవరపుకిరణ్, చింతగుంట్ల రవి, షేక్ వలి, పులిచెర్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ సంక్షేమ అధికారిణి జ్ఞానమ్మకు ఘన సన్మానం



**గుంతకల్లు మార్చి 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు బాలికల హాస్టల్ సంక్షేమ అధికారిణి మోపురిశెట్టి జ్ఞానమ్మను జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బాలికల హాస్టల్ నందు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు ధరణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వార్డెన్ జ్ఞానమ్మ బాలికలను కంటికి రెప్పలా చూసుకుంటూ, మంచి బోధన చేస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నా రని ప్రశంసించారు. అనంతరం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మామిడి కిరణ్ ను పరామర్శించిన యువనేత తమ్మినేని



**ఆముదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు మామిడి కిరణ్ ను వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మామిడి కిరణ్ ను బూర్జ మండలం అన్నంపేట గ్రామంలో తన స్వగృహమందు చిరంజీవి నాగ్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ,త్వరగా కోలుకోవాలని ఆశాభావ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి ఆదినారాయణ, మామిడి శ్రీను తోటాడ ఎంపీటీసీ సుధాకర్ ,తోటాడ సర్పంచ్ ఆనందరావు, సిరిపురం శ్రీనివాసరావు, మజ్జి రామ కరణం, అనిల్ ,దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కవియత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం







**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రఖ్యాత కవియత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం రాష్ట్ర స్థాయి కార్యక్రమం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ గారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రివర్యులు కొల్లురవీంద్ర , బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు సావిత్రమ్మ ,ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దెఅనురాధ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు,కుల నాయకులు అభిమానులు పాల్గొని కవియత్రి మొల్లమాంబకు నివాళులు అర్పించారు.

## ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం..

# 2027 నాటికి పూర్తి చేయడమే మా లక్ష్యం!

రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు

పనుల్లో నాణ్యతను పాటిస్తూనే, మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు.

ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోసినట్లు అవుతుందని వెల్లడి.

**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి, బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం పనుల పురోగతిని పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి, పనుల వేగంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన – అధికారులకు ఆదేశాలు :** ఎమ్మెల్యే బాలరాజు ప్రాజెక్టులోని కీలక విభాగాలైన స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం మరియు ఇతర ప్రధాన పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల స్థితిగతులు, సాంకేతిక అంశాలు మరియు భవిష్యత్తు కార్యాచరణను ఎమ్మెల్యేకు వివరించారు.

**నాణ్యత:** పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

**వేగం:** గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పనుల వేగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

**ప్రభుత్వ సంకల్పం :** అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విలేకరులతో మాట్లాడుతూ.. ”రాష్ట్ర అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు వెన్నెముక వంటిది. లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన పనులను పట్టాలెక్కించేందుకు ప్రత్యేక నిధులు సమకూరుస్తున్నాం.”



**గడువు:** 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**రైతు సంక్షేమం:** ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయ రంగం రూపురేఖలు మారుతాయని, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు.

**సమన్వయం:** ప్రభుత్వం, అధికారులు మరియు కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేసి అడ్డంకులను తొలగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం టీడీపీ మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ సెంట్రల్ లో ప్రజాదర్బార్



– ప్రజల సమస్యలు తెలుసుకున్న యువనాయకుడు బోండా రవితేజ

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి యువనాయకుడు బోండా రవితేజ హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఎదురవుతున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,ఘంటా కృష్ణ మోహన్ , ఎమ్మెల్యే పి. ఏ భార్గవ్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజలు నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

# రైతులకు హైదరాబాద్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థలకు అవగాహన పర్యటన

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** కడపలోని ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ద్వారా నిర్వహిస్తున్న ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కడప కింద షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక (ఎస్.సి.ఎస్.పి.) ప్రాజెక్ట్ రైతులకు రెండు రోజుల అవగాహన పర్యటనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ కు చెందిన ఐసిఏఆర్––ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ ఆర్థిక సహాయం అందించింది.ఈ పర్యటన మార్చి 12 నుండి 13, 2026 వరకు హైదరాబాద్ లోని ప్రముఖ వ్యవసాయ పరిశోధనా సంస్థలకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్. కృష్ణ ప్రియా, కోఆర్డినేటర్, ఏరువాక కేంద్రం, కడప సమన్వయం చేశారు.ఈ అవగాహన పర్యటనలో భాగంగా రైతులు ఐసిఏఆర్––ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ మరియు ఐసిఏఆర్––ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ సంస్థలను సందర్శించారు. అక్కడి శాస్త్రవేత్తలు రైతులకు నూనెగింజలు మరియు చిన్న ధాన్యాల పంటలలో ఆధునిక సాగు పద్ధతులు, నూతన వంగడాలు, సమగ్ర పంట పరిరక్షణ పద్ధతులు మరియు విలువ ఆధారిత ఉత్ప త్తులు గురించి వివరించారు.ఈ సందర్భంగా రైతులు ప్రయోగశాలలు, ప్రదర్శన క్షేత్రాలు మరియు వివిధ సాంకేతిక ప్రదర్శనలను పరిశీలించి పలు సందేహాలను శాస్త్రవేత్తలతో చర్చించారు. ఈ పర్యటన ద్వారా రైతులకు ఆధునిక వ్యవ సాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరగడంతో పాటు వాటిని తమ వ్యవసాయంలో అమలు చేయాలనే ఆసక్తి పెరి గింది.డాక్టర్ ఎన్. కృష్ణ ప్రియా మాట్లాడుతూ రైతులు ఈ పర్య టన ద్వారా కొత్త సాంకేతికతలను తెలుసుకొని తమ ప్రాంతా ల్లో అమలు చేస్తే దిగుబడులు పెరగడమే కాకుండా ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. రైతుల సామర్థ్యాలను పెం పొందించడం మరియు శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్స హించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ పర్యటనను నిర్వహించిన ఐసిఏఆర్––ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ మరియు డీఏఏటిటి సెంటర్, కడప కు కృతజ్ఞతలు తెలిపారు.





## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన మక్కా శ్రేయాన్స్

– జాతీయ ఒలంపిక్ యాడ్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు

– జోన్ స్తాయిలో 61 వ ర్యాంకు,జాతీయ స్థాయిలో 179 వ ర్యాంకు




**రాజాం , ప్రజాజ్యోతి న్యూస్:** రాజం పట్టణం లో ప్రభాకర్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న మక్కా శ్రేయాన్స్ నాయుడు , జాతీయ స్థాయిలో సిల్వర్ జోన్ సంస్థ నిర్వహించిన జాతీయ ఒలింపిక్ యాడ్ గణితం లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి తన ప్రతిభ చాటుకున్నాడు. జోన్ స్థాయిలో 61వ ర్యాంక్ , జాతీయ స్థాయిలో 179వ. ర్యాంక్ సాధించిన నాయుడుకు పాఠశాల సిబ్బంది గోల్డ్ మెడల్ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. శ్రేయాన్స్ నాయుడు తల్లిదండ్రులు. మక్కా సాయిబాబు నాయుడు, పెద్ద నాన్న మక్కా అప్పల నాయుడు , ప్రభాకర్ పాఠశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. నాయుడు కు పాఠశాల విద్యార్ధినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.


# అక్షర ఆంధ్ర అబ్యాసకులకు ఆదివారం పరీక్ష నిర్వహించాలి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** అక్షర ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా గత 100 రోజులు గా వాలంటీర్ ల ద్వారా గ్రామ స్థాయిలో అక్షరాలు , డిజిటల్ లీటరసీ పై అవగాహన క౯ల్పించుకొని అక్షరాలు నేర్చుకున్న లెర్నర్స్ అందరితో ఈ నెల పదిహేనవ తేదీన ఆదివారం నాడు సాయంత్రం లోగా పరీక్ష నిర్వహించాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థుల మార్కులు సంబంధిత ప్రొఫార్మ లో వెల్ఫేర్ అసిస్టెంట్ సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.వయోజన విద్యా శాఖ అధికారులు పంపిన ప్రశ్న పత్రాలు , పెన్నులు ,అక్షర మాల చార్ధులు ,సీల్డ్ కవర్ లను ఎంపిడిఓ కార్యాలయం లో జరిగిన సమావేశం లో వెల్ఫేర్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లు , వెలుగు వి. ఓ. ఏ.. లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎం. పి డి ఓ మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్ లు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు, వి. ఓ ఏ లు సమన్వయము తో లెర్నర్స్ కు ముందుగా సమాచారం ఇచ్చి అందరు విధిగా హాజరు అయి పరీక్ష వ్రాసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఉదయం నుండి సాయంత్రం లోగ తప్పనిసరిగా వారి నివాస గ్రామాలలోనే పరీక్ష వ్రాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంగూర్చి స్థానిక ప్రజా ప్రతి నిధులకు ముందుగా తెలియ జేసీ వారి సహకారం పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షులు పైడి అరుణ ,ఏ. పి ఓ పైల శ్రీనివాస్ ,ఏ. పి ఎం. రమణమూర్తి , గురుగుబెల్లి శ్యామలరావు తో పాటు వి. ఓ ఏ లు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు ,టెక్నికల్ అసిస్టెంట్ లు. కంప్యూటర్ ఆపరేటర్లు. వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.





## దొర్నిపాడు. 16 వ తేదీ నుంచి ఒంటిపూట బడులు. ఎం.ఇ.ఓ



**దొర్నిపాడు ప్రజాజ్యోతి మార్చి 13. (టి. అఖిల్ రిపోర్టర్ ) :** ఈ నెల 16 వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం అవుతున్నట్లు ఎం.ఇ.ఓ మనోహర్ రెడ్డి తెలిపారు. దొర్నిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థులకు పది పరీక్షల కారణంగా మధ్యాహ్నం 1 నుంచి 5 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు యధాతదంగా తరగతులు జరుగుతాయని తెలిపారు.

## రాపాక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్** :2024 –25 సంవత్సరంకు సంబంధించి పొందూరు మండలం రాపాక గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు, ఈ గ్రామ సభ ద్వారా సమస్యలను, లోపాజలను , మంచి అంశాలను సభ ద్వారా తెలియజేయుటకు ఇదొక అవకాశం గా భావించాలని సామాజిక తనిఖీ విభాగం అధికారులు తెలియజేశారు. అంతేకాకుండా 2024 –2025 మధ్యకాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 47 పనులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 9 పనులు మొత్తం కలిపి 56 పనులకు ఒక కోటి 18 లక్షలు రూపాయలు ఖర్చు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ భాను ప్రకాష్ ,కూటమి సర్పంచ్ అభ్యర్థి కండాపు శ్రీనివాసరావు, జడ్పిటిసి అభ్యర్థి బలగశంకర్ భాస్కరరావు, నీటి సంఘం అధ్యక్షులు కొంచాడ సన్యాసి, స్కూల్ చైర్మన్ శేషగిరిరావు, జనసేన నాయకులు కొంచాడ చిన్నమనాయుడు , ఫీల్డ్ అసిస్టెంట్ రామినాయుడు, కూటమి కార్యకర్తలు రామకృష్ణ, వెంకటేష్, చంటి, రమణ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

–పోలవరం నియోజకవర్గం ఇన్చార్జి బండి భాస్కర్ రావు–



**బుట్టాయగూడెం మార్చి 13(ప్రజాజ్యోతి):** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పోలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి భాస్కరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం బుట్టాయగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి భాస్కర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుకి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి కాలంలో చురుకుగా పార్టీకోసం పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను వారి గ్రామాలకు వెళ్లి భాస్కరరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండలం ప్రెసిడెంట్ చిడిపి కుటుంబరావు,మండల సెక్రెటరీ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పుస్తకాలు పంపిణీ



**గుంతకల్లు మార్చి 13 ((ప్రజా జ్యోతి):** గుంతకల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 2026––27విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం దోసలుడికి గ్రామంలో జెడ్పి హై స్కూల్ లో నిర్వహించబ డింది. ఈ కార్యక్రమంలో 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు సుమారు రూ.25,000 విలువైన స్టడీ మెటీరియల్స్ మరియు పుస్తకాలు పంపిణీ చేశారు. సుమారు 25 మంది విద్యార్థు లకు పంపిణీ చేశారు. ఈ స్టడీ మెటీరియల్స్‌ను రొటేరియన్ వంకదారు ప్రదీప్ కుమార్ (శ్రీ విఘ్నేష్ బుక్ వరల్డ్) ఉదారం గా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున ప్రదీప్ కుమార్ ని ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హై స్కూల్ హెడ్‌మాస్టర్, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్ ఆఫ్ గుంతకల్లు అధ్యక్షుడు యు. సుధీర్ కర్వా, కార్యదర్శి కె. రవి కుమార్, రొటేరియన్ శ్రీకాంత్ తదితర రొటేరియన్స్ పాల్గొని విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి.



**రుద్రవరం మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** చలివేంద్రాలలో చల్లని నీరు దాహార్తిని తీరుస్తుందని పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ అన్నారు. శుక్రవారం రుద్రవరంలోనిఆళ్లగడ్డ బస్టాండ్ సమీపంలో బైక్ మెకానిక్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సమీపించడంతో ఎండ బారి నుండి కాపాడుకోవడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దాతలు కూడా ప్రజలు గుమ్మి కూడే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రహదారుల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల బాటసారులకు వ్యవసాయ పనులు చేసుకునే కూలీలకు రైతులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దాతలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజంలో ప్రొద్దుటూరు యువతికి గోల్డ్ మెడల్!




**మార్చి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వై.వి.యూ.నిర్వహిస్తోన్న స్నాకోత్సవంలో ప్రొద్దుటూరు శ్రీనివాస నగర్ కి చెందిన షేక్ రేష్మా గవర్నర్ చేతులు మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. షేక్ రేష్మ 2019-21వసంవత్సరంలో జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ పూర్తిచేసి టాపర్గా నిలిచారు. సాధారణ గృహిణి గా తన తల్లి పడిన కష్టానికి ఈ గోల్డ్ మెడల్ సాధించడం ఆనందంగా ఉన్నదని రేష్మ కుటుంబసభ్యులు అన్నారు.

# బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసిన "చలివేంద్రాలను" ప్రారంభించిన బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూరు మార్చ్ 13(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్,బస్టాండ్, బడేసాబ్ దర్గా,కమిటీ కూడలల్లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన "చలివేంద్రాలను" మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రయాణికులు, కూలీలు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతుంటారని, వారికి చల్లని తాగునీరు అందించేందుకు బుట్టా ఫౌండేషన్ ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం బుట్టా ఫౌండేషన్ లక్ష్యమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో లేగ దూడలను పెంచాలి



**రుద్రవరం మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరంలోని పశు వైద్యశాలలో శుక్రవారం జిల్లా పశు ఘన అభివృద్ధి పశుసం వర్ధక శాఖ సంయుక్త లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో 40 దూడలు ఆకర్షణీయంగా నిలిచాయి.కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ తరపున లేగదుడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గేదెలకు కృత్రిమ గర్భధారణ యదసూదులు వేస్తే మేలు జాతి దూడలు ఉత్పత్తి చేయడం అలా కృత్రిమ గర్భధారణ వలన కలిగిన దూడలను పాడి రైతులు దూడల ప్రదర్శనలో ఉంచారని తెలిపారు. ఈ ప్రదర్శన ద్వారా ఇతర పాడి రైతులు అవగాహన కలిగి శాస్త్రీయ పద్ధతులు పాటించాలనిఅన్నారు. అదేవిధంగా దూడలు పోషణలో తీసుకోవాల్సిన మెలకువలు లింగ నిర్ధారక వీర్యం ద్వారా వేద సూది వేస్తే వచ్చే ఉపయోగాలు అలాగే ఈతకు ఈతకు ఎడం తగ్గిస్తే వచ్చే లాభాల గురించి పాడి రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించి కాల్షియం టానిక్ తో పాటు బహుమతి ప్రధానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడి డివి రమణయ్య, పశుసంవర్ధక శాఖ సహా య సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, సహాయ సంచాలకులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ చంద్రమోహన్, ఆలమూరు పశు వైద్యాధికారి నాగ ప్రసన్న, నాయకులు అల్లాడి శేఖర్, ఏ హెచ్ ఏ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి

### వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు పిలుపు

### నేడు టేకులబోరులో ఘనంగా జెండా ఆవిష్కరణ




**కూనవరం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కూనవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు (వైస్ ఎంపీపీ) బండారు సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పార్టీ శ్రేణులు, అభిమానులకు ప్రత్యేక పిలుపునిచ్చారు. మార్చి 14వ తేదీన టేకులబోరు గ్రామంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్‌తో పాటు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బండారు సాంబశివరావు మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. టేకులబోరులో తన ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, వీర మహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని వేడు కలను విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి, విచ్చేసిన వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కూనవరం మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి బండారు సాంబశివ రావు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా స్థానిక నాయకులు కొనియాడారు. మండలంలో జనసేన జెండాను మరింత బలంగా ఎగురవేయడానికి ఈ వేడుకలు ఒక వేదికగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ రాకేష్ చంద్ర సమీక్ష సమావేశం





**కడప ప్రజాజ్యోతి -- మణికంఠ 13 మార్చి 2026 :** కడప నగరపాలక సంస్థ కార్యాలయం మీటింగ్ హాల్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ రాకేష్ చంద్ర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షణం మరియు టాక్స్ కలెక్షన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులు, కార్యదర్శులకు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణం ర్యాంకింగ్స్‌లో రాష్ట్ర స్థాయి మరియు దేశ స్థాయిలో కడప నగరానికి మంచి స్థానం దక్కేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.నగర పరిశుభ్రత, చెత్త నిర్వహణ, ప్రజల అవగాహన కార్యక్రమాలు మరియు పారిశుధ్య నిర్వహణలో మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా నగరాభివృద్ధి కోసం టాక్స్ కలెక్షన్‌ను మరింత పెంచేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రతి విభాగం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వచ్ఛ సర్వేక్షణంలో కడప నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

# దుప్పట్ల పంపిణీ కార్యక్రమం





**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కర్ణాటక రాష్టంలో ఉడిపిపట్టణం లో గల ప్రముఖ శ్రీ కృష్ణ క్షేత్రం పుట్టిగే మఠ పిఠధిపతులు పతులు శ్రీశ్రీశ్రీ సుగుణేంద్రతీర్థ స్వామీజీ వారిచే అభినవ శ్రీకృష్ణదేవరాయ బిరుదు ప్రధానముతో సత్కరించబడిన సందర్భంగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ప్రజానికం ఆశీస్సులు మరియు భారత దేశ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ మరియు దేశ ప్రజల ఆశీస్సులతో శత వసంతాలు పరిపూర్ణమైన ఆరోగ్యంతో నిండు జీవితాన్ని జీవించాలని తద్వారా దేశ ప్రజలకు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాదిరిగా ఎంతో సేవ చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాదిరిగా దేశానికి అండగా ఉండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మాదిరిగా అంకిత భావంతో సేవ చేస్తారని ఆశిస్తూ వేడుకలు జరుపుకుం టున్న సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేని కోన మండలం కందికుప్ప గ్రామంలో జనసేన పార్టీ నాయ కులు ఆకాశం చంటిబాబు పేదలకు దుప్పట్ల పంపిణీ కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వ కొలను తాతాజీ, నల్లా శ్రీధర్, ఆర్.డి.ఎస్.ప్రసాద్ , లింగోలు పండు, ఆకాశం శ్రీనివాస్, ఏడిద నాని, నూకల నాగేశ్వరావు, పట్టా శివ, పాలెం సత్యనారాయణ, బొంతు జై రత్నం, కోట బాబీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గార్మెంట్స్ యూనిట్ ను ప్రారంభించి బుట్ట రేణుక, బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూరు మార్చ్ 13(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని వెంకటాపురం రోడ్డులో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గార్మెంట్స్ యూనిట్‌ను మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎమ్మిగనూరు పట్టణంలో గార్మెంట్స్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం అని తెలిపారు. ఈ గార్మెంట్స్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి లభించి వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆమె అన్నారు.ఇది కేవలం మొదటి అడుగే అని, భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్స్ యూనిట్ మేనేజర్ ఉషా,మహిళలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం తోనే రైతు సంక్షేమం... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**రుద్రవరం మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రుద్రవరం లోని మండల పరిషత్ సమావేశ భవనంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 200 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేయబోతున్నట్లు ఆమె వెల్లడించారు. అలాగే కేసీ కెనాల్, తెలుగుగంగ ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు రైతులకు నీటి కష్టాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని, సాగునీటితో పాటు 20 గ్రామాలకు తాగునీటి ఎద్దడి లేకుండా గుండ్లేరు ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పంటలకు గిట్టుబాటు ధరతో పాటు అంతర్జాతీయ ఎగుమతులకు కూడా అనుమతులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో అరటి, మిరప, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తామని, ఎమ్మెల్యేగా తనకున్న పరిచయాలతో ఆళ్లగడ్డ ప్రాంతానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని స్పష్టం చేశారు. 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్న విషయాన్ని ఆమె ఈ వేదిక ద్వారా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారి సుమతి, నాయకులు ఎల్బీ రంగనాయకులు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# రండి కలసి 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకను నెల్లూరు జిల్లా కార్యాలయం గోమతి నగర్ లో జరుపుకుందాం.



**మార్చి 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** "స్వార్థ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా, సామూహిక ఉన్నత ఆశయాలకు పురుడు పోసుకుంటూ సమాజ మార్పు కోసం పుట్టిన ఉద్యమమే జనసేన పార్టీ ఆవిర్భావం."ఈ వారం జనసైనికులకు పండగ వారమే ఒకపక్క 50,000 ఉద్యమి సభ్యత్వాలు దాటడం .రేపు జనసేన ఆవిర్భావ దినోత్సవం నెల్లూరు లోనే జరుపుకోవడం.మరో 4 రోజుల్లో మా అభిమాన నాయకుడు సినిమా "ఉస్తాద్" రిలీజ్ అవ్వడం. వేడుకలో జనసేన నాయకులు,వీరమహిళలు, జనసైనికులు మెగా మద్దతుదారులు భాగస్వాములు కండి ఇది అందరి పండుగ.కిషోర్ గునుకుల–జనసేనలిజనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు -- నెల్లూరులో ఘనంగా నిర్వహణకు పిలుపుజనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల పార్టీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించాలని సూచించిన నేపథ్యంలో, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం గోమ తి నగర్‌లో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, ఏపీ టిడ్కో కో-- చైర్మన్ వేములపాటి అజయ్ గారి చేతుల మీదుగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరుగనుంది. అనంతరం రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ కార్యక్రమం, అలాగే మధ్యాహ్న విందు కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసేన మెగా మద్దతుదారులు, ఉద్యమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణంలో ఆవిర్భావ వేడుకలను జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ,"జనసేన పార్టీ స్థాపన నుంచి గత 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం నిలబడి పోరాడిన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు రాజకీయాల్లో ఒక ప్రత్యామ్నాయ ధోరణిని చూపించారు. పదవులు లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ఆయన నాయకత్వం కోట్లాది యువతకు స్ఫూర్తిగా నిలిచింది.ఇప్పటికే గత 19 నెలలుగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల అభ్యున్నతి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, పరిపాలనలో పారదర్శకత, ప్రజల సమస్యలపై స్పందించే తీరు ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం.జనసేన పార్టీ ఆవిర్భావం ఒక రాజకీయ సంఘటన మాత్రమే కాదు, అది ఒక సామాజిక ఉద్యమం. ప్రతి జనసైనికుడు ఆ ఉద్యమానికి అంకితభావంతో పనిచేస్తూ నాయకుడు చూపిన మార్గంలో ముందుకు సాగాలి.కాబట్టి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలా కలిసి జరుపుకుందాం రండి" అని వారు పిలుపునిచ్చారు.

# నెల్లూరు జిల్లాలో రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రూ.110.97 కోట్లు జమ

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, మార్చి 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి ):** పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా నెల్లూరు జిల్లాలో 1,95,866 మంది రైతుల ఖాతాల్లో రూ.110.97 కోట్లు ప్రభుత్వం జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.శుక్రవారం నెల్లూరు రూరల్ మండలం పొట్టెపాలెం గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం కిసాన్ 22వ విడత కింద 1,63,125 మంది రైతులకు రూ.32.63 కోట్లు, అలాగే అన్నదాత సుఖీభవ మూడో విడత కింద 1,95,866 మంది రైతులకు రూ.78.35 కోట్లు విడుదల అవుతున్నట్లు చెప్పారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం రూ.110.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వివరించారు.రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో నిధులు అందించడం ఎంతో ముఖ్యమని, ప్రస్తుతం పంట కోతల సమయంలో ఈ డబ్బులు రైతులకు ఉపయోగపడతాయని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో ఈ ఏడాది రైతులు ఎంత ధాన్యం అందించినా ప్రభుత్వం మొత్తం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిపారు.జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 113 టీఎంసీల




నీరు సమృద్ధిగా నిల్వ ఉన్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో వర్షాలు తక్కువగా వచ్చినా కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సోమశిల, కండలేరు జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల మరమ్మతులు చేపట్టడంతో రైతాంగానికి మేలు జరుగుతుందని వివరించారు.
జిల్లాలో సుమారు 2,500 ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ద్వారా పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తూ రైతులకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఐదు సెంట్ల పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, ఉద్యానవన పంటల సాగుకు మొక్కలను కూడా నరేగా ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ...వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంపై ప్రత్యేక అధ్యయనం కోసం ఒక ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా "ఛాంపియన్ ఫార్మర్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.
ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని, ప్రతి విషయంలోనూ రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అనంతరం పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకాల మెగా చెక్కులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అలాగే పీఎం కిసాన్ పథకం కింద నిధుల మంజూరు.

**ముద్దనూరు మండలంలో 5,748 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం మరియు పియం కిసాన్ పథకం క్రింద 3.42 కోట్ల రూపాయలు నిధులు లబ్ది!**

**ముద్దనూరు మండలానికి అన్నదాత సుఖీభవ పథకం 3వ విడత క్రింద 2.30 కోట్లు అలాగే పి.యం. కిసాన్ పథకం 22వ విడత క్రింద 1.12 కోట్లు నిధులు రైతులు లబ్ది!**




**మార్చి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని 5748 మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం అలాగే పియం కిసాన్ పథకానికి సంబంధించిన నిధులను శుక్రవారం ప్రధాన మంత్రి అలాగే ముఖ్యమంత్రి చేతుల మీదుగా డిబిటి పద్ధతిలో జమ అవుతాయని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5748 మంది రైతులకు అన్నదాతసుఖీభవ పథకం సంబంధించిన 3 వ విడత నిధులు 2.30 కోట్లు అలాగే పియం కిసాన్ పథకం నకు సంబంధించిన 22 వ విడత నిధులు 1.12 కోట్లు మొత్తం 3.42 కోట్ల రూపాయలు మండలంలోని రైతులు లబ్ది పొందుతారని తెలిపారు.అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఆశయం అని తెలిపారు.

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన కాటసాని



**బనగానపల్లె( ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి =13 :** పాణ్యం ఎస్ఆర్బిసి కళ్యాణ మండపం నందు వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ ఎస్సీ విభాగం నాయకుడు బనగానపల్లె పట్టణానికి చెందిన బాయికాటి చిన్న సుబ్బరాయుడు తమ్ముని కూతురు వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు

# గిరిజన ప్రాంతంలో బిజెపి మోర్చా ఓ బి సి కార్యకర్తలు కవియత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం





**మార్చి13: ప్రజాజ్యోతి రిపోర్టర్: బి లోకేష్:**ప్రఖ్యాత కవియత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం రాష్ట్ర స్థాయి కార్యక్రమం మారేడుమిల్లి మండలం ఆకు మామిడి కోట గిరిజన గ్రామం లో బిజెపి మోర్చ ఓబిసి జిల్లా ప్రెసిడెంట్ ఐ వి వి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఇన్చార్జ్ ఏగి వీర్రాజు మండల ఇంచార్జ్ బసవ భుజింగారావు శాలివాహన కుమ్మరి కార్మికులకు చీరలు ఇచ్చి సాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలోబసవ లక్ష్మీ గణపతి అక్షయ లింగం, షేక్ కాజా రామ్ తుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మసీదులను సంధర్శించనున్న మంత్రివర్యులు బీసీ

**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి 13 :** బనగానపల్లె పట్టణంలోనేడు అనగా 14-03-2026 శనివారం నాడు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు ఉదయం 10 గంటలకు బనగానపల్లె పట్టణంలోని మసీదులు అన్నింటినీ సందర్శించనున్నారు.కావున కార్యకర్తలు అందరూ 10 నిమిషాలు ముందుగానే బనగానపల్లె క్యాంప్ కార్యాలయం చేసుకోగలరు

# విపరీతమయిన ఎండలు విద్యార్థుల పరిస్తితి ఏమిటి

## బిజెపి నాయకులు దేశాయి గురు రాజారావు



**నందవరం మార్చ్ 12(ప్రజా జ్యోతి ):** ప్రయివేటు మరియు కార్పోరేట్ స్కూల్స్ లో విద్యార్థులకు త్రాగునీటి సరఫరా మంచిగా అందిస్తున్నారా ?తరగతి గదులు చల్లబడటానికి విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా మరియు విద్యార్థులు డిహైడ్రేషన్ కు లోనుకాకుండా ఉండడానికి పాఠశాల యజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారు?లేకపోతే పిల్లల పర్యవేక్షణ గాలికి వదిలేసి కేవలం ఆదాయమార్గాలకోసమే ప్రయివేటు స్కూళ్ళు నడుపుచున్నారా?
పత్రికా ముఖంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మండల విద్యాధికారులను ప్రశ్నిస్తున్న బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్.నందవరం మండల కేంద్రములోని బిజెపి కార్యలయంలో విలేకరుల సమావేశంలో వారు మాటలాడుతు ప్రస్తుతం ఎండలు మండిపోతున్నటువంటి పరిస్తితులలో ప్రభుత్వ మరియు ముక్యంగా ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులకు కనీసం వేడిని తగ్గించడానికి మంచి సీలింగ్ ఫ్యాన్లు కూడా లేని పరిస్తితి, ఉదయం తొమ్మిదిగంటలకే విపరీతమయిన ఎండలు ఉన్నందున విద్యార్థులకు పుష్కలంగా త్రాగునీటి వసతి మరియు తరగతిగదులు చల్లబడటానికి తగిన ఏర్పాట్లను చేయడానికి అన్ని పాఠశాలకు కచ్చితమైన నిర్ధిష్టమైన ఆదేశాలను తక్షణమే జారీచేయాలని విద్యాధికారులను కోరారు.ఇలాంటి పరిస్తితులలో విద్యార్థులకు ఏదయినా అసౌకర్యం కలిగినా అలాగే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతినే పరిస్తితులు వస్తే దానికి సంబందిత విద్యాధికారులే పూర్తిబాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యం మీద ఎంతో నమ్మకంతో అలాగే తాము కష్టపడి చెమటోడ్చి సంపాదించిన డబ్బులతో వేలకు వేలు డబ్బులు పాఠశాల ఫీజులరూపంలో కడుతు తమపిల్లలను పాఠశాలలకు పంపుసున్నారని అలాంటపుడు పిల్లలు పాఠశాలలో ఉన్నంతవరకు వారి యెక్క పూర్తిబాధ్యత పాఠశాల యజమాన్యాలదే అని గుర్తు చేశారు.తీవ్రమైన యెండల వలన నియోజకవర్గంలో ఒక్క విద్యార్థికి కూడా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురైతే మాత్రం ఎవరిని వదిలే పరిస్తితి ఉండదని బాధ్యులైనటువంటి వారిమీద శాఖాపరమైన మరియు చట్టపరంగా చర్యలు తీసుకొవడానికి పై అదికారులకు కూడా పిర్యాదు చెయ్యవలసి వస్తుందని తెలియచేశారు.

# పెరిగిన వంట గ్యాస్ ధరలు




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి =13 :** పెరిగిన వంట గ్యాస్ ధరలతో సామాన్యుడిని వంట ఇంట్లో మంటలు...జ్రూ× ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య.. ఈరోజు బనగానపల్లె పట్టణం అమరజీవి పొట్టి రాములు సెంటర్లో సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ నాయకులు మాట్లాడుతూ... నిత్యవసర సరుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం సామాన్య మధ్య తరగతి పేద ప్రజలకు కోలుకోలేని పరిస్థితి ఇప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల సతమతమవుతున్న ప్రజల పైన అదనపు భారాన్ని గోరుచుట్టు పై రోకలిపోటుల మారిన పరిస్థితి. గత కొన్ని రోజులుగాగ గ్యాస్దరులు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి ఇప్పుడు వెయ్యి రూపాయలు చెల్లిస్తే కానీ గ్యాస్ సిలిండర్ సామాన్యుడి చేతిలోకి రావడం లేదు. ఒకవైపు గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నమెంట్ చెపుతున్న అక్రమంగా గ్యాస్ ఏజెన్సీలు ఈరోజు ఒక సిలిండర్ 1500 రూపాయలు విక్రయిస్తున్నారు, ఈ ధరల పెంపు వంట ఇంటికి పరిమితం కాకుండా పరోక్షంగా హోటల్స్ హాస్టల్ పై చిన్న వ్యాపారస్తులపై భారం పడుతుంది ఇతర ఆహార పదార్థాల కూడా పెరుగుదల కూడా కారణమవుతుంది పరోక్షంగా ద్రవ్యల్బన పెరిగి ఆర్థిక మాంద్యాన్ని గురి చేసే విధంగా తయారవుతున్నది, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి అక్రమంగా దొడ్డి దారిన విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సిలిండర్లతో నిరసన చేశారు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు కుళాయి స్వామి శివ నాగయ్య స్వరూప యల్లేశ్వరి హోటల్ రాముడు సుబ్బయ్య మహిళా సమైక్య కార్యకర్తలు పద్మ చంద్రమ్మ మహిళలు పాల్గొన్నారు

# జీలుగుమిల్లిలో అమానుషం రైతు పామాయిల్ తోట కు నిప్పు అంటించిన దుండగులు

## నష్టపోయిన తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు కుటుంబం వేడుకుంటోంది.



**( జీలుగుమిల్లి /ప్రజాజ్యోతి )?**జీలుగుమిల్లి మండలంలోని తాటియాకులగూడెం గ్రామానికి చెందిన ఒక సన్నకారు రైతుకు గుర్తు తెలియని వ్యక్తులు కోలుకోలేని నష్టాన్ని మిగిల్చారు. కష్టపడి పెంచుకున్న పంటను కళ్లముందే బూడిద చేయడంతో ఆ రైతు కుటుంబం వీధిన పడింది.
తాటియాకులగూడెం గ్రామానికి చెందిన కలపాల రామారావు (తండ్రి: సంక్రియ) అనే రైతుకు జీలుగుమిల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 49/2లో సాగు భూమి ఉంది. అక్కడ ఆయన పామాయిల్ తోటను సాగు చేస్తున్నారు. కాగా, నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దురుద్దేశంతో రామారావు పొలం కట్టవకు నిప్పు పెట్టారు.
**పంట నష్టం:** కట్టవకు పెట్టిన మంటలు వేగంగా వ్యాపించడంతో పక్కనే ఉన్న పామాయిల్ చెట్లు పూర్తిగా కాలిపోయాయి.
**ఆస్తి నష్టం:** మంటల ధాటికి తోటలోని మోటార్ బోరు కూడా పూర్తిగా దెబ్బతిని కాలిపోయింది.
పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో రైతు రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
**న్యాయం కోసం వేడుకోలు:** ఈ ఘటనపై బాధితుడు ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు."నేను ఎవరికీ ఏ హాని చేయలేదు. కష్టపడి పెంచుకున్న తోటను ఇలా తగలబెట్టడం వల్ల నేను ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నాను. పోలీసులు విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలి" అని రామారావు కన్నీటి పర్యంతమయ్యారు.?ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించి, తమను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేయడమైనది.ఆళ్లగడ్డ పరిధిలోని ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పరిధిలోని ప్రజలు ఏదైనా సమస్యలపై అధికారులను కలిస్తే వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

## 10వ తరగతి విద్యార్థిని /విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ ప్రోత్సహం



**చాగలమర్రి , మార్చి 13( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలం లో వున్నా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లో వున్నా 10వ తరగతి విద్యార్థులు ఎగ్జామ్స్ 16వ తేదీన మొదలు అవుతున్నాయి కావున అన్ని పాఠశాలలో వాసవి విద్యా సమాజము తరపున ఎగ్జామ్స్ రాసే ప్యాడ్లను ఇవ్వడం జరిగింది.ప్రతి విద్యార్థి మంచి మార్కులతో పాస్ కావాలని గా మంచి స్థాయి కి రావాలని వాసవి జూనియర్ కళాశాల బృందం వారు కోరుకుంటున్నారు..ఈ కార్యక్రమంలో వాసవి జూనియర్ కళాశాల కరస్పెడెంట్ ఆర్.రమణ గుప్తా మరియు డిగ్రీ కళాశాల కరెస్పాడెంట్ బడిగేంచల రఘురామ్ , డిగ్రీ కళాశాల సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి , తొమ్మాంద్రు విద్యాసాగర్ , అధ్యాపక బృందము పాల్గొన్నారు.

## వేసవిలో జాగ్రత్తలు తీసుకోండి - ఆరోగ్యంగా ఉండండి

– మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ఎండలు రోజు రోజుకు పెరుగు తున్నందున అందుకు తగ్గట్టు జాగ్రత్తలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నర్సింహారెడ్డి అన్నారు.శుక్రవారం బద్వేల్ మండలం అనంతరాజుపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది లార్వా ,ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎండలలో తేలికపాటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. మజ్జిగ,టెంకాయ నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను త్రాగాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, తదితర విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ఎక్కువ పైపులైన్ పై దృష్టి పెట్టాలన్నారు.పైపు లీక్ అయినచోట్ల పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్లు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మొల్లమ్మ జయంతి వేడుకలు



**బాపట్ల మార్చి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించిన కవయిత్రి మొల్లమ్మ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మొల్లమ్మకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొల్లమ్మ చిత్రపటానికి సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో ఆతుకూరి మొల్లమాంబకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించినప్పటికీ తన ప్రతిభతో అసామాన్య కీర్తిని సంపాదించారని పేర్కొన్నారు.ఉమ్మడి కడప జిల్లాలోని గోపవరం గ్రామంలో జన్మించిన మొల్లమ్మ, 16వ శతాబ్దంలో మహిళలకు విద్యావకాశాలు తక్కువగా ఉన్న కాలంలోనే తన కవితా ప్రతిభతో అందరి ప్రశంసలు పొందారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. సాధారణ ప్రజలకు కూడా సులభంగా అర్థమయ్యే భాషలో రామాయణాన్ని రచించడం ఆమె ప్రత్యేకత అని వివరించారు.పట్టుదల, అంకితభావం ఉంటే ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చని మొల్లమ్మ జీవితం ద్వారా తెలుసుకోవచ్చని డీఎస్పీ పేర్కొన్నారు. ఆమె జీవితం నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు మరింత ఆదాయం కల్పించడమే లక్ష్యం: కలెక్టర్

ప్రకృతి వ్యవసాయం, పామ్ ఆయిల్ -- ఉద్యాన పంటలపై దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్



**బాపట్ల మార్చి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందిస్తున్నదన్నారు.బట్టిప్రోలు మండలంలోని రైతు సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం మూడో విడత ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనందబాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.6 వేలూ, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలూ అందజేస్తోందని తెలిపారు. రైతులు బ్యాంక్ ఖాతాలను ఆధార్, మొబైల్ నంబర్లతో లింక్ చేసుకోవాలని సూచించారు. పామ్ ఆయిల్, ఉద్యాన పంటలు సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని చెప్పారు.రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటల విజయగాథలను స్వర్ణ బాపట్ల వెబ్‌సైట్ మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అమరావతి ప్రాంతానికి సమీపంగా ఉండటం వల్ల ఈ ప్రాంత రైతులు పండించే పంటలకు మంచి మార్కెట్ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్క ఆనందబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బిందు సేద్య పరికరాలను 90 శాతం రాయితీతో అందిస్తున్నామని తెలిపారు.రైతులు భూసార పరీక్షలు చేయించుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని, వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1,60,441 మంది రైతులకు సంబంధించిన రూ.91.35 కోట్ల మెగా చెక్కును కలెక్టర్ డా. వినోద్ కుమార్, ఎమ్మెల్యే నక్క ఆనందబాబుతో కలిసి అందజేశారు.అనంతరం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ కూరగాయల ప్రదర్శనను, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను పరిశీలించారు. జిల్లాలోని 24 రైతు సేవా కేంద్రాల ద్వారా మినుములు, పెసలు కొనుగోలు జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి. గ్లోరియా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి యల్. ప్రభాకర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ వాసుల తాగునీటి కష్టాలకు విముక్తి

--మంత్రి ఆదేశాలతో తక్షణ పరిష్కారం



**లక్కిరెడ్డిపల్లి, మార్చి 13 ప్రజా జ్యోతి :** మండలంలోని ముందుండి సమస్యను పరిష్కరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్. కేంద్రంలోని బాలాజీ నగర్ కాలనీ వాసులు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీలో తాగునీటి సరఫరా చేసే బోర్ మోటార్ ఒక్కసారిగా కాలిపోవడంతో, ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాగునీరు లేక, నిత్యవసర పనులకు నీరు దొరక్క కాలనీ వాసులు పడుతున్న అవస్థలను గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు.

**మంత్రి గారి ప్రత్యేక చొరవ....**ప్రజల విన్నపంపై తక్షణమే స్పందించిన షఫీ నాయక్, ఈ సమస్య తీవ్రతను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వివరించారు. ప్రజల ఇబ్బందుల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి, ఏ ఒక్కరికీ తాగునీటి కష్టం రాకూడదని, తక్షణమే కాలనీలో కొత్త మోటార్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.యుద్ధ ప్రాతిపదికన మోటార్ ఏర్పాటుమంత్రి గారి ఆదేశాల మేరకు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ వ్యక్తిగత పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన కొత్త బోర్ మోటార్‌ను తెప్పించి బాలాజీ నగర్ లో అమర్చారు. మోటార్ బిగించి, నీటి సరఫరాను పునరుద్ధరించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తమ సమస్యను విన్న వెంటనే స్పందించి, నీటి కష్టాల నుంచి గట్టెక్కించిన మంత్రి కి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ కి బాలాజీ నగర్ కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే పరిష్కరించే నాయకులు ఉన్నందుకు సంతోషంగా ఉందని" స్థానికులు కొనియాడారు.

## మార్చి 17,18 డివైఎఫ్ఐ జనచైతన్య జీపు జాతాను జయప్రదం చేయండి.

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని పిలుపునిచ్చారు.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** డ్రగ్స్,గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాతా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తెలిపారు. శుక్రవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి రెండు అన్నారు.వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు,ఇటు సమాజానికి పనికిరాకుండా పోతున్నారని అన్నారు.వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందన్నారు.డ్రగ్స్,గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాల్లో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తూ వెళ్తామన్నారు. 17న బద్వేలులో జీపు జాత ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ,కమలాపురం నియోజకవర్గాల మీదుగా వెళుతూ 18వ తేదీ సాయంత్రం జాతా కడపలో ముగుస్తుందన్నారు.ఈ జాతా ను యువత,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, మహిళ కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా, పట్టణ ఉపాధ్యక్షులు సి సుధాకర్, రవికుమార్,రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే అంబులెన్స్ లో మూడు మృతదేహాల తరలింపు

# ఇదేనా గిరిజనుల అభివృద్ధి

**మార్చి13: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్:** గిరిజనాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తు న్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెలదీస్తుందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు ఆరోపించారు కనీసం చనిపోయిన వారిని ప్రభుత్వ ఆసుపత్రి నుండి వారి వారి స్వగ్రామానికి 160 కి. మీ. వేరు వేరు గ్రామాలకి తరలించడానికి మహాప్రస్థానం లేని దయనీయ స్థితిలో ఈ రోజు పోలవరం జిల్లా గిరిజనుల పరిస్థితి ఉందని లోత.రామారావు ఆరోపించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిన మూడు వేర్వేరు మండలాలకు చెందిన గిరిజన మృతదేహాలను సుమారుగా 160 కిలోమీటర్లు ఒకవైపు ప్రయాణంలో మహా ప్రస్థానంలో తరలించడానికి చనిపోయిన బాడీలను తీసుకువెళ్లడం కోసం గిరిజనులు వారి మృతదేహాల వెంట వెళ్లలేని పరిస్థితులలో కన్నటి పర్యంతం అయ్యి వారి బాధను చూసేవారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రామారావు అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. దేవీపట్నం, కొయ్యూరు, గుర్తేడు మూడు మండలాలకి చెందిన మూడు మృతదేహాలు ఎప్పటికీ వారి గమ్యం చేరుతాయో తెలియదని బాధిత గిరిజనులు బాధపడుతుంటే అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమని రామారావు వెల్లడించారు. రెండు మృతదేహాలను తీసుకొని మహా



ప్రస్థానం అంబులెన్సు పెద్దాపురం వరకు బాడీలను తీసుకోని వచ్చేసరికి మరో మృతదేహం ఉందనీ కాకినాడ హాస్పిటల్ నుంచి ఫోన్ రావడంతో గంటల తరబడి అక్కడే అంబులెన్స్ వేసి ఉంది ఒకే అంబులెన్సులో మూడు మృతుదేహాలు తరలింపు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఇద్దరు చిన్నారులు ఒక మహిళ మరణించారు వీళ్ళందర్నీ కాకినాడ నుండి మారేడుమిల్లి మీదుగా స్వగ్రామాలకు వెళ్లడానికి ఒకే అంబులెన్స్ లో వెళ్లడంతో వీరిలో కొయ్యూరు మండలం కొమ్మనూరు గ్రామానికి చెందిన శిశువు మరణించింది. గుర్తేడు మండలం దుంపవలస గ్రామానికి చెందిన సోమాలమ్మ జన్మనిచ్చిన శిశువు మరణించింది. దేవీపట్నం మండలం, ధోనలంక గ్రామానికి చెందిన స్వర్ణలత సుమారు 30, సంవత్సరాలు మరణించింది వీరి ముగ్గురు వేరు వేరు ప్రాంతాలు అయినప్పటికీ ఒకే అంబులెన్స్ లో తరలించడం జరిగిందనీ రామారావు అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చాలా గొప్పగా చెప్తారు. కానీ స్వాతంత్రం ఒచ్చి 78, సంవత్సరాలు గడుస్తున్నా గిరిజనుల యొక్క ఆవేదన ప్రభుత్వానికి గాని, ప్రభుత్వ అధికారులకు గాని పట్టటం లేదని ఇదేనా గిరినాభివృద్ధి అంటే అని లోత.రామారావు ఆరోపణ చేశారు. మరొక్కసారి ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా అధికారుల తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు.

# మార్చి 17,18 డివైఎఫ్ఐ జనచైతన్య జీపు జాతాను జయప్రదం చేయండి.

## - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని పిలుపునిచ్చారు.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** డ్రగ్స్, గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాతా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తెలిపారు. శుక్రవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి రెండు అన్నారు. వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు, ఇటు సమాజానికి పనికిరాకుండా పోతున్నారని అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాల్లో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తూ వెళ్తామన్నారు. 17న బద్వేలులో జీపు జాత ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ,కమలాపురం నియోజకవర్గాల మీదుగా వెళుతూ 18వ తేదీ సాయంత్రం జాతా కడపలో ముగుస్తుందన్నారు. ఈ జాతా ను యువత,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, మహిళ కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా, పట్టణ ఉపాధ్యక్షులు సి సుధాకర్, రవికుమార్,రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపిన జిల్లా ఎస్పీ పి జగదీష్



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 13) :** అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలతో పట్టణ త్రీటౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అనంతపురం ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం ఉదయం నుండి డ్రగ్స్ నియంత్రణనే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేశారు. నార్కోటిక్స్ కనుక్కోవడంలో తర్ఫీదు పొందిన జాగిలంతో విస్తృత తనిఖీలు చేయడం జరిగింది. అందులో భాగంగానే అనుమానితులు, వారి బ్యాగులు, లగేజీలను టైగర్ జాగిలంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు.

# 14 -15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి





## - మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** 14 -15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం బద్వేల్ పట్టణంలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు సంబంధించి బాలికలకు హెచ్.పి.వి టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ముఖ్య అతిధి గా హాజరయ్యారు. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య బాలికలకు హెచ్.పి.వి టీకా వేయడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించవచ్చని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా టీకా వేయించుకోవాలని సూచించారు. అనంతరం మార్చి 8 ఉమెన్స్ డే కి అనుబంధంగా లీడ్స్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ పద్మావతి ని, డాక్టర్ లక్ష్మీదేవి ని, డాక్టర్ సౌమ్య ని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ముమ్మరంగా సాగుతున్న గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులు ?

## సర్పంచ్ చిర్రి జగదాంబ.

### వైయస్సార్సీపీ నాయకురాలు, గ్రామ సర్పంచ్ చిర్రి జగదాంబ ఆధ్వర్యంలో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట.

### గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్ల సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి.





**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ) :** జీలుగుమిల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. గ్రామంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా వైయస్సార్సీపీ నాయకురాలు, గ్రామ సర్పంచ్ చిర్రి జగదాంబ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. గత కొంతకాలంగా వర్షం వస్తే చాలు బురదమయంగా మారుతున్న వీధులను గుర్తించి, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఆమె ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని పలు వార్డులలో మొత్తం 673 మీటర్ల పొడవునా ఈ గ్రావెల్ రోడ్లను నిర్మించారు.

**నిర్మించిన రోడ్ల వివరాలు:**

కలపర్తి శ్రీను ఇల్లు - మానూరి నరసింహారావు ఇల్లు- 95 మీటర్లు
మాత్రపు రాజేష్ ఇల్లు - పోతురాజు సత్యనారాయణ ఇల్లు- 176 మీటర్లు
అంగన్‌వాడీ కేంద్రం - కొత్తూరు మోహన్ రావు ఇల్లు - 30 మీటర్లు
ముంగమూరు రాజు ఇల్లు - బొంతు వెంకటేశ్వరరావు ఇల్లు- 40 మీటర్లు
అన్నపూర్ణ ఇల్లు - కొప్పుల గంగరాజు ఇల్లు -60 మీటర్లు
మహాలక్ష్మి ఇల్లు - కొనకళ్ళ ముత్తయ్య ఇల్లు-40 మీటర్లు
రామకృష్ణ గోడ - మైలవరపు రాము షాప్-42 మీటర్లు
జడ్పీహెచ్ హై స్కూల్ - చిట్టిబొమ్మ శ్రీనివాసరావు ఇల్లు-25 మీటర్లు
యుగంధర్ ఇల్లు - వాసబత్తుల గంగాధర్ ఇల్లు-47 మీటర్లు
శ్రీరామ మూర్తి ఇల్లు - కొప్పుల వెంకన్న ఇల్లు - 118 మీటర్లు

**గ్రామాభివృద్ధే మా లక్ష్యం: సర్పంచ్ జగదాంబ**

ఈ సందర్భంగా సర్పంచ్ చిర్రి జగదాంబ మాట్లాడుతూ.. వైయస్సార్సీపీ ఆశయాలకు అనుగుణంగా, జీలుగుమిల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామస్థుల విన్నపం మేరకు ప్రాధాన్యత క్రమంలో ఈ రోడ్ల నిర్మాణం చేపట్టామని, దీనివల్ల అంతర్గత రవాణా సులభతరం అవుతుందని ఆమె తెలిపారు.

**గ్రామస్తుల హర్షం:** తమ వీధుల్లో దశాబ్దాలుగా ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు సర్పంచ్ జగదాంబకు మరియు వైయస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

## సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్



బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి వద్ద నరసింహ రెడ్డి కి చెందిన అరటి పంట అగ్నికి ఆహుతి అయి తోట కాలిపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. తోట్లపల్లి వద్ద అగ్నికి ఆహుతి అయిన అరటి తోటను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరసింహారెడ్డి అనే రైతు నాలుగు నర ఎకరాలు అరటి తోట సాగుచేసుకుంటూ ఉండగా పంట చేతికి వచ్చే సమయానికి పంట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావడంతో రైతు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని వారు తెలిపారు. అప్పు చేసి పంట పండిస్తే పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడం దురదృష్టకరం అని వారు అన్నారు. నష్టపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరటి తోట ప్రమాదవశాత్తు కాలిపోతే అగ్రికల్చర్ అధికారులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ వెళ్ళి పంటను పరిశీలించి రైతుకు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ ఉంటే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. మండల అధికారులు తక్షణం స్పందించి కాలిపోయిన పంటను పరిశీలించి రైతును ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరటి తోట రైతు నరసింహారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, చక్రవర్తి బాలయ్య లు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో కోగంటి....!!

## రంజాన్ పండగ సందర్భంగా "కోగంటి సత్యం" ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ....!!!



**జి.కొండూరు:( మార్చి 13,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టి ప్రోలు నాగేశ్వరరావు):** ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ను పురస్కరించుకుని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ షాబు గారి ఆస్థానంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం.... సౌజన్యంతో ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం మాట్లాడుతూ.... రంజాన్ పండుగ ఎంతో ముఖ్యమైందన్నారు. రంజాన్ ఐక్యతకు ప్రత్యేకత అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసంలో మత సామరస్యానికి ప్రతీక, మత సామరస్య భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అలాగే తాము సంపాదించిన దానిలో 20 శాతం పేద వర్గాలకు ఖర్చు చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు తోఫా పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ పండుగా సందర్భంగా సుమారు వెయ్యి మంది మహిళలకు 2 వేల రూపాయలు ఖరీదు చేసే చీరలను పంపిణీ చేయడంతో పాటు,వెయ్యి మందికి ముస్లిం సోదరులకు 21 వస్తువులతో కూడిన రంజాన్ తోఫాను అందించడం జరిగింది. అలాగే ఈ సందర్భంగానే వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కోగంటి సత్యం మాట్లాడుతూ తాను ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన లేదన్నారు. సేవా మార్గంలో నడవడమే నా అభిమతం అన్నారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ నిస్వార్థంతో సేవా కార్యక్రమాలు చేస్తూ కోగంటి సత్యం పేదలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. అల్లా ఆయనకు ఆయురారోగ్యాలు, యోగక్షేమాలు ప్రసాదించాలని ప్రార్థించినట్లు అని తెలిపారు. ఈ సందర్భంగా కోగంటి సత్యం కు శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోగంటి సత్యం అభిమానులు,అత్యధికమంది ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు.







# ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం.. 2027 నాటికి పూర్తి చేయడమే మా లక్ష్యం!

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు

### పనుల్లో నాణ్యతను పాటిస్తూనే, మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు.

### ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోసినట్లు అవుతుందని వెల్లడి.



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి, బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన పోలవరం పనుల పురోగతిని పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి, పనుల వేగంపైఅధికారులతోసమీక్ష నిర్వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన - అధికారులకు ఆదేశాలు**

?ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రాజెక్టులోని కీలక విభాగాలైన స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం మరియు ఇతర ప్రధాన పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల స్థితిగతులు, సాంకేతిక అంశాలు మరియు భవిష్యత్తు కార్యాచరణను ఎమ్మెల్యేకు వివరించారు.

**నాణ్యత:** పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

**వేగం:** గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పనుల వేగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

**ప్రభుత్వ సంకల్పం** ?అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విలేకరులతో మాట్లాడుతూ..

?"రాష్ట్ర అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు వెన్నెముక వంటిది. లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన పనులను పట్టాలెక్కించేందుకు ప్రత్యేక నిధులు సమకూరుస్తున్నాం."

**గడువు:** 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**రైతు సంక్షేమం:** ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయ రంగం రూపురేఖలు మారుతాయని, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు.

**సమన్వయం:** ప్రభుత్వం, అధికారులు మరియు కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేసి అడ్డంకులను తొలగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం టీడీపీ మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



**బాపట్ల మార్చి 13 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన పాల్గొని రైతులతో కలిసి కేంద్ర, రాష్ట్ర నాయకుల వర్చువల్ ప్రసంగాలను వీక్షించారు. కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గానికి చెందిన మొత్తం 18,385 మంది రైతులకు రూ. 10.32 కోట్ల విలువైన నిధులను సూచించే భారీ చెక్కును జాయింట్ కలెక్టర్ భావనతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సాగునీటి సదుపాయాల నుండి మద్దతు ధరల వరకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అదనపు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ కావడం వల్ల వారికి మరింత లాభం కలుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై దిలీప్ కుమార్ గురజాల...**

**చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని వ్యాఖ్య....**



**హోళగుంద, మార్చ్ 13, ప్రజా జ్యోతి న్యూస్:** – హోళగుంద మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్ కుమార్ గురజాల మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా నిత్యం ప్రయాణికులతో, ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. అదేవిధంగా మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మరెన్నో ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్,షఫీఉల్లా తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా,జమియతే అహలే హదీస్ అధ్యక్షుడు సాదిక్, కోశాధికారి ఉమర్, టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, సొసైటీ సభ్యులు శాలి షబ్బీర్, షఫీ, రఫీక్,సుభాన్,చాంద్,షాకీర్,తాహెర్ పాల్గొన్నారు.

# కేజీబీవి లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**" కూనవరం మార్చి 13 ( ప్రజా జ్యోతి )" :** పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట కేజీబీవి పాఠశాల మరియు కళాశాల నందు 6 వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయింది. అని పాఠశాల ప్రిన్సిపాల్ సున్నం స్వరాజ్యం శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో 40సీట్లకు అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను 40 సీట్లకు విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. మిగిలిన తరగుతులకు మిగిలిన సిట్లు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ దరఖాస్తులను మార్చి 12 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు స్వీకరిస్తామని అన్నారు. కనుక ఆసక్తి గల విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# పట్టణంలో ప్రజా సౌకర్యాలపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు




**బాపట్ల మార్చి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పట్టణంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మరియు అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి. రఘునాధ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తాగునీటి సరఫరా వ్యవస్థ, డ్రైనేజీ పనులు మరియు ప్రజా సౌకర్యాలను పరిశీలించారు.మునిసిపల్ ఫిల్ట్రేషన్ ప్లాంట్‌ను సందర్శించిన కమిషనర్ ఫిల్టర్ బెడ్స్ పనితీరును పరిశీలించి తాగునీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం హై లిఫ్ట్ పంప్ హౌస్‌ను తనిఖీ చేసి మోటార్ల పనితీరును పరిశీలించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ప్రస్తుతం సుమారు 26 అడుగుల నీటి నిల్వ ఉందని అధికారులు తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.అనంతరం అన్న కాంటీన్‌ను సందర్శించి అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వేసవి వేడి దృష్ట్యా కాంటీన్ వద్దకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా షెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తదుపరి 23వ వార్డు బ్యాంక్ కాలనీ, 14వ వార్డు కారుమూరి హనుమంతరావు కాలనీల్లో పర్యటించి ప్రజలకు చెత్తను తడి, పొడి, హానికరంగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఒక ఇంటిలో ఏర్పాటు చేసిన టెర్రస్ గార్డెన్‌ను కూడా పరిశీలించి ఇలాంటి పర్యావరణ కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.అలాగే 7వ వార్డు శాంతి నగర్‌లో డ్రైనేజీ పూడిక తీత పనులను పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, చేవూరి కరుణ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కొత్త రకం సైబర్ పంజా

**అంగన్వాడి, హెల్త్ డిపార్ట్మెంట్ అంటూ మోసానికి పాల్పడిన సైబర్ నేరగాళ్లు**






**హోళగుంద, మార్చి 13,ప్రజా జ్యోతి న్యూస్** –రోజు రోజుకి సైబర్ నేరగాళ్ల మోసాలు రకరకాల దోపిడితో ప్రజల డబ్బులను కాజేస్తున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రానికి చెందిన షాకీర్ అనే యువకుడికి అంగన్వాడి, హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఫోన్ చేస్తున్నామంటూ o91 72899 82513 నెంబర్ నుంచి బాధితుడికి ఫోన్ వచ్చింది. ప్రభుత్వం ద్వారా మొదటి కాన్పు 6000 రూపాయలు అందించడం జరుగుతుందని అకౌంటు, ఫోన్ పే నంబరు తదితర వివరాలు కావాలని సైబర్ నేరగాడు బాధితుడికి కోరగా అమాయకుడైన బాధితుడు అకౌంటు తదితర వివరాలు అన్ని తెలియజేశాడు. ఇది జీరో అకౌంట్ కావడంతో మీకు డబ్బులు జమ కాలేదని, ఎకౌంటు యాక్టివేషన్ కొరకు ఫినో పేమెంట్స్ బ్యాంక్ అనే బ్యాంకు యందు కొత్త ఖాతా చేయించాడు. ఆ ఖాతా యందు ముందుగా 10000 రూపాయలు, తర్వాత 5000 రూపాయలు, మళ్లీ నాలుగు వేల రూపాయలు ఫోన్ పే ద్వారా జమ చేయాలని సూచించాడు. దీంతో ఇది సైబర్ మోసం అని పసిగట్ట లేకపోయినా బాధితుడు సైబర్ నేరగాడు చెప్పిన విధంగా మొత్తం 19వేల రూపాయలు జమ చేశాడు. తర్వాత సదరు నెంబరుకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో ఖంగుతిన్న బాధితుడు స్నేహితులకు విషయాన్ని తెలుపగా ఇది సైబర్ నేరగాళ్ల పని అని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.అయితే సైబర్ నేరాలకు ఇంకెప్పుడు అడ్డుకట్టు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# నేల ఆరోగ్యంపై రైతులు శ్రద్ధ పెట్టాలి

**భూసార పరీక్షలతో సరైన ఎరువుల వినియోగం సాధ్యం**

**రైతులకు వర్మీకంపోస్టు, రైజోబియం పంపిణీ**

**మూలపాలెం రైతులకు బాపట్ల వ్యవసాయ కళాశాల శిక్షణ కార్యక్రమం**



**బాపట్ల మార్చి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రైతులు తాము పండిస్తున్న నేలపై సరైన అవగాహన పెంచుకొని, నేల పరిస్థితులను నిరంతరం గమనిస్తూ శాస్త్రీయ పద్ధతులు పాటిస్తేనే పంటల దిగుబడి మెరుగుపడుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలో మృత్తికా శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఐసీఏఆర్ ఎస్సి సబ్ ప్లాన్ సహకారంతో మూలపాలెం గ్రామానికి చెందిన ఎస్సి రైతుల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు నేల ఆరోగ్యం గురించి అపోహలు లేదా సందేహాలు ఉంటే బాపట్ల వ్యవసాయ కళాశాల మృత్తికా శాస్త్ర విభాగాన్ని సందర్శించి నిపుణుల సలహాలు పొందాలని సూచించారు.ఈ సందర్భంగా పంట సంరక్షణలో వానపాముల ప్రాధాన్యత, వాటి ఎంపిక విధానం, బెడ్స్ తయారీ, వాటి ఉపయోగాలు మరియు పంటల ఉత్పాదకతపై వాటి ప్రభావం గురించి వివరించారు. అలాగే భూసార పరీక్షల అవసరం, వాటి ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు.మృత్తికా విభాగాధిపతి డా. ఎం. లత నేలలో తేమను సమర్థవంతంగా నిర్వహించే విధానాలు, సేంద్రియ వ్యర్థాలను వినియోగించే పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. నేల ఆరోగ్యం కాపాడటానికి సేంద్రియ మరియు జీవ ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పంటలకు అవసరమైన పోషకాలను గుర్తించడం, శాస్త్రీయ పద్ధతిలో ఎరువులు వినియోగించడం, భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు సేకరించే విధానంపై విద్యార్థులు రైతులకు ప్రదర్శన ఇచ్చారు. అనంతరం రైతులకు వర్మీకంపోస్టు మరియు రైజోబియం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా. ఏ.జె. సువర్ణలత, డా. పి. మోహన్ రావు, డా. పి. అంజిబాబు, ఎం. స్వప్న, కె. నాన్సీ, డా. బి. అపర్ణతో పాటు పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు మరియు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# చెయ్యేరులో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమం



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ కార్యక్రమంలో గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) గారు పాల్గొని రైతులకు ఆర్థిక సహాయాన్ని లాంఛనంగా అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం సహాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తూ రైతులకు మరింత మద్దతు కల్పిస్తోంది.ముమ్మిడివరం నియోజకవర్గంలో మూడవ విడత ఆర్థిక సహాయం గా మొత్తం 23,555 మంది రైతులకు రూ. 13.06కోట్ల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు.

**మండలాల వారీగా చూస్తే**

ఐ. పోలవరం మండలం -- 6197 మంది రైతులకు రూ.3.49 కోట్లు

కాట్రేనికోన మండలం -- 5627 మంది రైతులకు రూ.3.08 కోట్లు

తాళ్లరేవు మండలం -- 4036 మంది రైతులకు రూ.2.33 కోట్లు

ముమ్మిడివరం మండలం -- 7695 మంది రైతులకు రూ.4.16 కోట్లు.

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మొత్తం రూ.20,000 వరకు పెట్టుబడి సహాయం అందించబడుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రైతు సోదర సోదరీమణులు రైతు కార్మికులు, కౌలు రైతులు మీడియా మిత్రులు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన ఆర్యవైశ్యులు....



**చాగలమర్రి , మార్చి 13(ప్రజాజ్యోతి న్యూస్);** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో వడిబియ్యం సమర్పిస్తారు.ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు. ఉభయదారులుగా నగరూరు జనార్ధన్ ధర్మపత్ని లక్ష్మీ కుమారుడు కళ్యాణ్ పాల్గొన్నారు.మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పటించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ తిప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వరప్రసాద్ , కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండ : ఎంఎల్ఏ అస్మిత్ రెడ్డి



**(పెద్దవడుగూరు, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 13):** అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ రైతన్న మీకోసం" కార్యక్రమం భాగంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడో విడత నిధులు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు షాదిఖానాలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎరువుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఏడిఏ వెంకట రాముడు, మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, తెలుగుదేశం మండల నాయకులు, చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, బాల్ రెడ్డి, వీరన్నపల్లి రంగప్ప, రావులుడికి తిరుపాల్, విశ్వ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సామాజిక తనిఖీ ప్రజావేదిక

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం...**



**కంబదూరు మార్చి 13 (ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబ దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయం ఆవరణం నందు శుక్రవారం డ్వామా పీడీ ,ప్రొసీడింగ్ అధికారి సలీం భాషా అధ్యక్షతన 18 వ విడత సామాజిక బహిరంగ తనిఖీ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని 12 గ్రామ పంచాయతీ లలో గత ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పలు అభివృద్ధి పనుల నాణ్యత పట్ల , క్షేత్ర స్థాయిలో ఐవా లు తనిఖీ చేసిన నివేదికలను చదివి వినిపించారు... ఈ సభలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఉపాధి హామీ సిబ్బంది ,రైతులు,సీనియర్ మేట్ లు, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ..

**10వ తరగతి పరీక్షల్లో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తానన్న ఎస్ఐ లోకేష్ కుమార్..**

**కంబదూరు మార్చి 13(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందున సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎస్ఐ లోకేష్ కుమార్, మండల ప్రజా ప్రతినిధులు, మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి సరస్వతి పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ పలు సూచనలు ఇచ్చారు. ఎస్ఐ లోకేష్ కుమార్ ,మాట్లాడుతూ కంబదూరు మండలంలో పదవ తరగతి విద్యార్థులు బాగా కష్టపడి పరీక్షలలో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు మరియు 580 మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఉచితంగా చదివిస్తానని ఎస్ఐ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముందు ముందు చదువుకునే విద్యకు పదవ తరగతి మార్కులే ముఖ్యమని కొనియాడారు. కాబట్టి ఈ ఆఖరి పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు చన్నమల్లప్ప, మాట్లాడుతూ మన తల్లిదండ్రులు మనపై ఎంతో నమ్మకంతో పాఠశాలకు పంపినందుకు మనం కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మన తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. అనంతరం ఆ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మన్ చంద్రకళ, మరియు ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కాంతా రాజు, గాయత్రి, ఎస్ టి ఓ వేణుగోపాల్, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు చెల్లా కిషోర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం...



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకంలో భాగంగా మూడో విడత నిధులను పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు మొత్తం 19 కోట్ల 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతున్నదని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు తోడ్పాటుగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపి ట్రైకార్ చైర్మన్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి బుచ్చిబాబు, ఏవోలు రాంబాబు, పోసేరావు, బాలాజీ, బీజేపీ గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ అధ్యక్షుడు మంగిన కొండ, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏ.వి, ఏ.ఎం.సి డైరెక్టర్ స్వాతి, కూటమి నాయకులు కరిబండి నాగరాజు, పాదం ప్రసాద్, చీకట్ల సాయి, తెలగం శెట్టి రాంప్రసాద్, సీత, కొణతాల ప్రసాద్ తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మర్రివీడులో పర్యటించిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

### --ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు



**కాకినాడ జిల్లా మార్చి 13( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్ట్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకు గ్రామ వైసిపి నాయకులు సఖిరెడ్డి బుజ్జి పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిగా మర్రివీడు పర్యటనకు వచ్చిన ముద్రగడ గిరిబాబుకు భారీ బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. గ్రామ వీధుల్లో బైక్ ర్యాలీతో తమ అభిమాన నేత ముద్రగడ గిరిబాబును ఊరేగింపుగాఊరేగింపుగా సఖిరెడ్డి చిట్టిబాబు నివాసం వద్దకు ర్యాలీగా తరలివెళ్లారు. తమ అభిమాన నేతకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ అత్యంత అభిమానంతో స్వాగతం పలికిన మర్రివీడు గ్రామ వైసిపి పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి పార్టీ బలోపేత దిశగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నన్ను నేరుగా సంప్రదించాలని గిరిబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,మండల పార్టీ రూరల్ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,నాయకులు వీరం రెడ్డి వీరంరెడ్డి రామకృష్ణ,సఖిరెడ్డి రాహుల్ గాంధీ,పలికెల బ్రహ్మం,అంజి,రామారావు, వీరబాబు,ధర్మ, వెంకన్న రాజు, లోవ రాజు,అప్పారావు,దొరబాబు, కాలారీ సత్తిబాబు,చంటిబాబు, కోరాడ దుర్గ,కొండబాబు, రమణయ్యపేట రాజు,దొర,సతీష్,రాయవరం రమణ దుర్గ,కొండపల్లి బాబి,సీతా రాంబాబు,అడబాల భద్రరావు తదితర వైసిపి పార్టీ శ్రేణులు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు..

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాదక్ హాస్పిటల్ డాక్టర్లకు ఘన సన్మానం



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** శుక్రవారం నాడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాధక్ హాస్పిటల్ డాక్టర్ హుస్సేన్ వారి శ్రీమతి డాక్టర్ జరీనా బేగం గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బద్వేల్ టౌన్ లైబ్రేరియన్ ఓంకారం లక్ష్మీదేవి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో మరియు ఉగాది పండుగ పురస్కరించుకొని గత 20 రోజులుగా సాధక్ హాస్పిటల్ నందు కులమతాలకతీతంగా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగిందని కాబట్టి డాక్టర్లు ఇద్దరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సృజన స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దైవం జీవం పోస్తాడని.. అలాగే తల్లితండ్రులు జన్మనిస్తారని.. అలాగే మనకు ఏ సంబంధం లేకుండా వైద్యులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి మనకు ఏ ఆపద వచ్చిన అనారోగ్యం వచ్చిన వైద్య సేవలు అందించి మన ప్రాణాలు కాపాడుతారని కొనియాడారు. అలాగే ప్రొఫెసర్ రవికుమార్, కౌన్సిలర్ మహమ్మద్ హసన్, తెలుగుదేశం నాయకులు అలంఘిర్ భాష, ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఏ. సత్తార్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో డాక్టర్ హుస్సేన్ ఫాతిమా మసీదులో దాదాపు లక్ష యాభై వేల రూపాయల వ్యయంతో వారం రోజులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ ఆల్లబకాష్, కె.ఎం.ఆర్ ట్రావెల్స్ ఎస్ఎం భాష, జగన్ ట్రావెల్స్ కె. బి రసూల్. ఖాజాగౌస్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది.

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి.

పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతుకూ ప్రభుత్వ లబ్ధి చేకూరడమే మా లక్ష్యం."

?" కేవలం సాయం అందించడమే కాకుండా, రైతును ఒక వ్యాపారవేత్తగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాము."



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** అన్నదాతల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' పథకంలో భాగంగా మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు 19 కోట్ల 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు.

**ప్రత్యక్ష సాయం:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

**అధికారులకు సూచన:** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.

**పారదర్శకత:** నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని ఆయన హామీ ఇచ్చారు.

?"రైతులు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.

**ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి." – చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే...**

?ఈ కార్యక్రమంలో ట్రైగర్ చైర్మన్ బొరుగుల శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి బుచ్చిబాబు, ఏవోలు పోసే రావు, బాలాజీ పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు బిజెపి గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ అధ్యక్షుడు మంగిన కొండ, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏ.వి, ఏ.ఎం.సి డైరెక్టర్ స్వాతి, కూటమి ప్రతినిధులు కరిబెండి నాగరాజు, పాదం ప్రసాద్, చీకట్ల సాయి, తెలగం శెట్టి రాంప్రసాద్, సీత, కొణతాల ప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల. గ్రామానికి మంచి పేరు తేవాలి హెచ్ఎం, సరళ

### . భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవికి పూజలు



**ముత్తుకూరు, మార్చి 13 (ప్రజా జ్యోతి )** ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో పరీక్షల్లో విద్యార్థిని,విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ,తల్లిదండ్రులకు, పాఠశాల,ఉపాధ్యాయులకు, గ్రామానికి,మంచి పేరు తీసుకురావాలని కృష్ణపట్నం గ్రామం జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం సరళ ఆకాంక్షించారు, శుక్రవారం మండలంలోని కృష్ణపట్నం గ్రామం జెడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటూ పాఠశాల నందు చదువుల తల్లి సరస్వతి దేవికి భక్తిశ్రద్ధలతో పూజలును ఘనంగా జరుపుకున్నారు, ప్రత్యేక పుష్పాలంకరణతో సరస్వతి దేవిని అలంకరించారు, విద్యార్థులు కొత్త బట్టలు ధరించి జరగనున్న పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సరస్వతి దేవిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించారు. అర్చకులు రామనాథ శర్మ పూజ కార్యక్రమాలు గావించారు. హరిహరాదుల సేవా సమితి సభ్యులు ఆవుల పాండురంగయ్య, పాఠశాల కమిటీ చైర్మన్, వావిళ్ళ రమణయ్య, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ప్రోత్సహిస్తూ పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు, పై కార్యక్రమానికి కృష్ణపట్నం పోర్ట్ అదాని ఫౌండేషన్ సి యస్ ఆర్ హెడ్, రాజేష్ రంజన్, కార్పొరేట్ హెడ్, మృత్యుంజయ్ లు విచ్చేసి పై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ హెచ్ఎం,సరళ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు నిత్యం సరస్వతి దేవి ఆరాధన చేస్తే సరస్వతీ దేవి కరుణా కటాక్షాలు పొంది మంచిజ్ఞానం సిద్ధిస్తుందని తద్వారా చదువులోఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె సూచించారు, అలాగే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతోపాటు, తల్లిదండ్రులు,గురువులను గౌరవించడం తమ బాధ్యతగా భావించి ముందుకు సాగాలని ఆమె విద్యార్థులకు సూచించారు, అనంతరం పలువురు విద్యార్థిని,విద్యార్థులు మాట్లాడారు తమ ఉన్నతమైన అభ్యున్నత కొరకు విద్యాబుద్ధులు నేర్పడంలో వెన్నంటే ఉండి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు, పై కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొ ంది, అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బోటుపై నదిలోకి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేసిన మైనింగ్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి



**తాళ్లపూడి, మార్చి 13, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలంలో ఉన్న బోట్ మెన్ ఇసుక రీచ్ లలో ర్యాంప్ నిర్వాహకులు అక్రమంగా డ్రెడ్జింగ్ చేసి ఇసుక తవ్వకాలు జరిపిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి మైనింగ్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ బోటుపై నదిలోకి వెళ్లి పరిశీలించగా ఎక్కడ నదిలో డ్రిజ్జర్ల ఇసుకతో తవ్వకాలు చేసినట్లు గాని డ్రెడ్జింగ్ కు సంబంధించిన బోట్లు డ్రెజ్జర్లులు కనిపించలేదని తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలు అక్రమ రవాణా జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు..



**కంబదూరు మార్చి 13 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల పరిధిలోని అండేపల్లి గ్రామానికి చెందిన కనక శ్రీనివాసులు, డీలర్ ఆహ్వానం మేరకు శుక్రవారం అతని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కంబదూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల శ్రీరాములు, మండల కన్వీనర్ శివన్న, క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మరాయుడు, చెరువు సంఘం వైస్ ప్రెసిడెంట్ బాలచంద్ర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, ఆలయ ధర్మకర్త గాజుల హనుమంతరాయుడు, వెంకటనారాయణ, మార్కెట్ యాడ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, శీన డీలర్, గాజుల తిప్పేస్వామి డీలర్, చెరువు సంఘం డైరెక్టర్ కమలపురి శ్రీనాథ్, పర్లచెడు హనుమంతు, సన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 13 (ప్రజా జ్యోతి):** శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి 20,000రూపాయలు ఇచ్చి రైతులకు అండగా ఉంటామని చెప్పిన విధంగా ఈరోజు మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు కేంద్ర ప్రభుత్వం 2000 రాష్ట్ర ప్రభు త్వం 4000 మొత్తంగా కలిపి 6000 రూపాయలు ఈరోజు రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం మల్లేనిపల్లి గ్రామం నందు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులను గుంతకల్లు నియోజకవర్గం మొత్తం రైతన్నలకు 16 కోట్లా 31లక్షల రూపాయలు రైతన్నల సమక్షంలో చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడుతలుగా ఏడాదికి 20000 రూపాయలు చొప్పున రైతన్న ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతులకు అండగా నిలబడే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైతన్నలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు మరియు మల్లెనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి సీనియర్ నాయకులు గాజుల శ్రీరాములు...



**కంబదూరు మార్చి13(ప్రజా జ్యోతి):న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల మండల కేంద్రంలోని , పేరుమామిళ్ల భీమసేన, ఆహ్వానం మేరకు కంబదూరు గ్రామం లో తన కుమారుడు నగేష్-అంజలి, ల వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల టిడిపి సీనియర్ నాయకులు గాజుల శ్రీరాములు, మరియు ఆలయ ధర్మకర్త హనుమంత రాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, డీలర్ సీన, కొడతల శ్రీరాములు, గాజుల సన్న, పర్ల సెట్టు హనుమంతు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,